మీరే చదువరి.. క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.. ప్రపంచవ్యాప్త వార్తలు చదవండి...

# నేటి ఈవార్తలు

NETI EVARTHALU దినపత్రిక

మీరే విలేకరి.. క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.. మీ ప్రాంతంలోని వార్తలు పంపండి..

గురువారం THURSDAY 18-9-2025 | జగిత్యాల JAGITIAL | పేజీలు: 8 PAGES:8 | వెల రూ.2.00 PRICE: 2.00 | సంపుటి: 1 Volume:1 | సంచిక: 80 Issue: 80

18 సెప్టెంబర్ 2025 - గురువారం శ్రీ విశ్వావసు నామ సంవత్సరం దక్షిణాయనం - వర్ష ఋతువు భాద్రపద మాసం - కృష్ణపక్షం సూర్యోదయం - ఉ. 6:08 సూర్యాస్తమయం - సా. 6:12 తిథి ద్వాదశి రా. 11:27 వరకు తరువాత త్రయోదశి సంస్కృత వారం బృహస్పతి వాసరః నక్షత్రం పుష్యమి ఉ. 6:29 వరకు తరువాత ఆశ్లేష యోగం శివ రా. 9:33 వరకు కరణం కౌలవ ఉ. 11:31 వరకు తైతుల రా. 11:27 వరకు వర్జ్యం రా. 7:38 నుండి రా. 9:16 వరకు దుర్ముహూర్తం ఉ. 10:09 నుండి ఉ. 10:57 వరకు మ. 2:59 నుండి మ. 3:47 వరకు రాహుకాలం మ. 1:40 నుండి మ. 3:11 వరకు యమగండం ఉ. 6:08 నుండి ఉ. 7:38 వరకు గుళికాకాలం ఉ. 9:09 నుండి ఉ. 10:39 వరకు బ్రహ్మముహూర్తం తె. 4:32 నుండి తె. 5:20 వరకు అమృత ఘడియలు తె. 5:27 నుండి ఉ. 7:05 వరకు అభిజిత్ ముహూర్తం ఉ. 11:46 నుండి మ. 12:34 వరకు

Published from Jagitial
www.evarthalu.com





# తెలంగాణ రాజ్యాధికార పార్టీ

తీన్మార్ జెండా.. బీసీల అజెండా

## కొత్త పార్టీ ప్రకటించిన తీన్మార్ మల్లన్న

**ఎరుపు, ఆకుపచ్చ రంగులతో పార్టీ జెండా.. ఆత్మగౌరవం, అధికారం, వాటా నినాదం**

**అధ్యక్షుడిగా మల్లన్న, ఇద్దరు వర్కింగ్ ప్రెసిడెంట్లు.. ప్రధాన కార్యదర్శులుగా నలుగురికి చాన్స్**

**ఆసీనులైన పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు.. పార్టీ అధికార ప్రతినిధిగా 'కృత్రిమ మేధ'**

బంజారాహిల్స్/హైదరాబాద్, సెప్టెంబర్ 17 (ఈవార్తలు): ఉద్యమాల గడ్డ తెలంగాణపై మరో పొద్దు పొడిచింది. బీసీలకు రాజ్యాధికారమే లక్ష్యంగా 'తెలంగాణ రాజ్యాధికార పార్టీ' పేరుతో రాష్ట్ర రాజకీయాల్లో పెను సంచలనం సృష్టించేందుకు తీన్మార్ మల్లన్న నేతృత్వంలో మరో కొత్త పార్టీ పురుడుపోసుకుంది. బుధవారం బంజారాహిల్స్ తాజ్ కృష్ణా హెూటల్‌లో జరిగిన కార్యక్రమంలో పార్టీ ఆవిష్కరణ జరిగింది. ఎరుపు, ఆకుపచ్చ రంగుల సమ్మేళనంతో రూపుదిద్దుకున్న పార్టీ జెండాను బీసీ మేధావి నారాగోని చేతుల మీదుగా ఆవిష్కరించారు. రైతుల కష్టానికి ఆకుపచ్చ, కార్మికుల చెమట చుక్కలకు ఎరుపు ప్రతీకగా ఈ రంగులను ఎంపిక చేశారు. జెండా మధ్యలో కార్మిక చక్రం, రెండు ఆలీవ్ ఆకులు, బిగించిన పిడికిలి ప్రతీకలు ఉంచడం ద్వారా "ఆత్మగౌరవం, అధికారం, వాటా" అనే నినాదాన్ని ప్రతిబింబించేలా తీర్చిదిద్దారు. పార్టీ స్థాపనతో పాటు, కీలకమైన రాష్ట్ర తరువాయి 2 వ పేజీలో...



అధికారం కొన్ని వర్గాలకే పరిమితం కాకుండా సాధారణ ప్రజలకు అందించడమే టీఆర్పీ లక్ష్యం. అసెంబ్లీ మెట్లు ఎక్కని బీసీలను శాసనసభలోకి తీసుకెళ్లే దిశగా ముందుకుసాగుతాం. ఇకపై బీ-ఫాంల కోసం పెద్ద పార్టీల కార్యాలయాల వద్ద వేచి ఉండే రోజులు ముగిసిపోనున్నాయి.

– తీన్మార్ మల్లన్న



# ఏడుగురు స్పాట్ డెడ్

**నెల్లూరులో ఘోర రోడ్డు ప్రమాదం**

**కారును ఢీకొన్న టిప్పర్ లారీ**

**మృతుల్లో చిన్నారి కూడా**

**చంద్రబాబు, జగన్ దిగ్భ్రాంతి**

నెల్లూరు, సెప్టెంబర్ 17 (ఈవార్తలు): ఏపీలోని నెల్లూరు జిల్లా సంగం మండలం పెరమన వద్ద బుధవారం మధ్యాహ్నం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. జాతీయ రహదారిపై దూసుకొచ్చిన టిప్పర్ లారీ, ఎదురుగా వస్తున్న మారుతి ఫ్రొనెక్స్ కారును అతివేగంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న చిన్నారి సహా ఏడుగురు అక్కడికక్కడే మృతి చెందారు. లారీ ఢీకొట్టిన తర్వాత కొంత దూరం వరకూ కారును లాక్కెళ్లడంతో, వాహనం నుజ్జునుజ్జయ్యింది. ఏపీ 40 హెచ్జీ 0758 నంబర్ కారు నెల్లూరు నుంచి కడప జిల్లా బద్వేల్ వెళ్తున్న క్రమంలో రాంగ్ రూట్‌లో వచ్చిన ఇసుక లారీ వేగంగా ఢీకొట్టింది. ప్రమాద తరువాయి 2 వ పేజీలో...

# ఆర్టీసీలో 1,743 పోస్టులు

**1,000 డ్రైవర్ పోస్టులు, 743 వర్క్‌మెన్ పోస్టులు**

**నోటిఫికేషన్ విడుదల చేసిన టీజీఎస్ ఆర్టీసీ**

**అక్టోబర్ 8 నుంచి దరఖాస్తులు ప్రారంభం**




హైదరాబాద్, సెప్టెంబర్ 17 (ఈవార్తలు): నిరుద్యోగులకు తెలంగాణ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ (టీజీఎస్ఆర్టీసీ) శుభవార్త చెపన్పింది. వివిధ విభాగాల్లో ఖాళీల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నోటిఫికేషన్ ద్వారా 1,000 డ్రైవర్ పోస్టులు, 743 శ్రామిక్ (వర్క్‌మెన్) పోస్టుల నియామకానికి ప్రకటన జారీ చేసింది. అక్టోబర్ 8వ తేదీ ఉదయం నుంచి దరఖాస్తుల స్వీకరించనున్నట్లు తెలిపింది. ఆన్‌లైన్‌లో అప్లికేషన్లు స్వీకరిస్తారు. పూర్తి వివరాలకు https://www.tgprb.in సందర్శించవచ్చని సూచించింది. పోస్టుల భర్తీపై ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ కూడా ట్వీట్ చేశారు. 'ఉద్యోగార్థులకు శుభవార్త!! టీజీఎస్ ఆర్టీసీలో 1,743 పోస్టుల భర్తీకి తెలంగాణ పోలీస్ నియామక మండలి నోటిఫికేషన్ జారీ చేసింది' అని ట్వీట్ చేశారు. డ్రైవర్ ఉద్యోగాలకు జీతం రూ.29,960 నుంచి, శ్రామిక్ పోస్టులకు నెలకు జీతం రూ.16,550 నుంచి రూ.45,030 వరకు ఉంటుందని పేర్కొన్నారు.

**డ్రైవర్ పోస్టుల వివరాలు:** ఆదిలాబాద్ జిల్లాలో 21, మంచిర్యాల 24, నిర్మల్ 21, ఆసిఫాబాద్ జిల్లాలో 15 పోస్టులు ఉన్నాయి. ఇక కరీంనగర్ జిల్లాలో 12, పెద్దపల్లి జిల్లాలో 10, తరువాయి 2 వ పేజీలో...



డిసెంబర్ కోటా శ్రీవారి ఆర్జిత సేవా టికెట్లు

## నేడే విడుదల

2



**బంగారం-వెండి ధరలు**

| | |
|---|---|
| బంగారం (గ్రాము-24 క్యారెట్స్): | రూ.11,171 |
| వెండి (గ్రాము): | రూ.142 |
| ప్లాటినం (గ్రాము): | రూ.3,931 |



# నిజాం పాలనలో దారుణాలు

**దేశ ఐక్యత కోసం సైనికులు అనేక త్యాగాలు**

**ఇది నవభారతం.. ఎవరికీ భయపడదు.. స్వస్థ్ నారీసశక్త్ ప్రారంభోత్సవంలో మోదీ**

భోపాల్: నిజాం పాలనలో హైదరాబాద్ సంస్థానంలో అనేక దారుణాలు జరిగాయని ప్రధాని నరేంద్రమోదీ గుర్తు చేశారు. బుధవారం మధ్యప్రదేశ్‌లోని ధార్ జిల్లాలో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. "ఈ రోజు సెప్టెంబర్ 17. ఇది మరో చరిత్రాత్మకమైన రోజు. సర్దార్ వల్లభాయ్ పటేల్ ఎంతో ధైర్య సాహసాలు చూపించి హైదరాబాద్‌ను దేశంలో విలీనం చేశారు. దీంతో నిజాం అకృత్యాల నుంచి సంస్థానానికి విముక్తి లభించింది. దానికి గుర్తుగా హైదరాబాద్ విమోచనదినం నిర్వహిస్తున్నాం " అని మోదీ అన్నారు. దేశ ఐక్యత కోసం మన సైనికులు అనేక త్యాగాలు చేశారని కొనియాడారు. అణుముప్పులకు నవ భారతం భయపడదని మోదీ అన్నారు. "ఇది నవభారతం. ఎవరికీ భయపడదు. శత్రువుల భూభాగంలోకి వెళ్లి వారిని మనబలగాలు మట్టుపెట్టాయి. అణుబెదిరింపులకు తలొగ్గదు" అని స్పష్టం చేశారు. పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ ఆసీం మునీర్ అణు బెదిరింపులపై మరోసారి తరువాయి 2 వ పేజీలో...

# రాచరికానికి గోరీ కట్టాం

**నియంతృత్వ పాలనను ఓడించాం**

**ప్రజాపాలనను సాధించుకున్నాం**

**గేట్ ఆఫ్ వరల్డ్‌గా హైదరాబాద్**

**30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీ**

**ప్రజాపాలన దినోత్సవంలో సీఎం**

హైదరాబాద్, సెప్టెంబర్ 17 (ఈవార్తలు): సీఎం రేవంత్ మాట్లాడుతూ..తెలంగాణ ప్రజాస్వామ్య చరిత్రకు శ్రీకారం చుట్టిన శుభదినం ఈ రోజు.. ప్రజల చేత, ప్రజల కొరకు, ప్రజలే రాసుకున్న పోరాట చరిత్ర మనది.. నిజాం నియంతృత్వంపై సామాన్యుడు సాయుధ పోరాటంతో సాధించుకున్న విజయం ఈ రోజు మనం అనుభవిస్తోన్న ప్రజాస్వామ్యం.. ప్రపంచ ఉద్యమాల చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ ఘనత తెలంగాణ సాయుధ పోరాటానిది 1948, సెప్టెంబర్ 17.. ఈ పోరాటంలో ప్రజలు విజయం సాధించి, స్వేచ్ఛాపతాకను ఎగుర వేసిన రోజు.. ఈ గడ్డపై రాచరికానికి గోరీ కట్టి.. ప్రజా పాలనకు హారతి పట్టిన రోజు సెప్టెంబర్ 17.. అందుకే -2 వ పేజీలో...



ప్రపంచ ఉద్యమాల చరిత్రలోనే తెలంగాణ సాయుధ పోరాటం ఒక గొప్ప మైలురాయిగా నిలుస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని పబ్లిక్ గార్డెన్స్‌లో నిర్వహించిన ప్రజా పాలన దినోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సీఎం జాతీయ జెండా ఆవిష్కరించారు.



# నియంతృత్వం పోవాలి

**తెలంగాణలో సంక్షేమ రాజ్యం రావాలి**

**ప్రజా వ్యతిరేక ప్రభుత్వంపై పోరాడుతాం**

**అమరులందరికీ శిరస్సు వంచి నివాళి**

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

హైదరాబాద్, సెప్టెంబర్ 17 (ఈవార్తలు): తెలంగాణలో మరోసారి సంక్షేమ, అభివృద్ధి రాజ్యం రావాలని, నియంతృత్వ పోకడలు లేని ప్రజాస్వామిక రాజ్యం రావాలని మాజీ మంత్రి, భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ (బీఆర్ఎస్) వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆకాంక్షించారు. తెలంగాణ అంటేనే త్యాగాల గడ్డ, పోరాటాల అడ్డ అని తెలిపారు. ప్రజా వ్యతిరేక ప్రభుత్వంపై బీఆర్ఎస్ తన పోరును కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. తెలంగాణ భవన్‌లో బుధవారం జరిగిన సెప్టెంబర్ 17 వేడుకల్లో ఆయన మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమ తరువాయి 2 వ పేజీలో...

## విశ్వవాణి



పుట్టగొడుగుల్లో ఉండే సిలోసైబిన్' అనే సహజసిద్ధ సమ్మేళనం మనిషి కణాలు మరింత కాలం బతికేలా చేస్తాయట. మనిషి కణాల ఆయుర్దాయాన్ని దాదాపు 50 శాతం పెంచుతాయని తాజా అధ్యయనంలో ఎమోరీ యూనివర్సిటీ, బేలర్ కాలేజ్ ఆఫ్ మెడిసిన్ శాస్త్రవేత్తలు గుర్తించారు.

# ఈవీఎంలపై అభ్యర్థి కలర్ ఫొటో

**ఎన్నికల సంఘం కీలక నిర్ణయం.. బీహార్ ఎన్నికల నుంచి అమలు**



న్యూఢిల్లీ: ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్లు (ఈవీఎంలు)పై కేంద్ర ఎన్నికల కమిషన్ కీలక నిర్ణయం తీసుకుంది. ఈవీఎంలపై ఇప్పటి వరకూ పార్టీ గుర్తులు మాత్రమే ఉండేవి. ఇక, గుర్తులతో పాటు పోటీచేసే అభ్యర్థుల కలర్ ఫొటోలను కూడా ఉంచనున్నట్టు బుధవారం తెలిపింది. బిహార్ అసెంబ్లీ ఎన్నికల నుంచే ఈ కొత్త నిబంధనలు అమల్లోకి రానున్నాయి. ఈవీఎం బ్యాలెట్లపై కలర్ ఫొటోలను ముద్రించడం వల్ల ఓటర్లకు మరింత స్పష్టం వస్తుందని పేర్కొంది. ఈ కొత్త నిబంధనలు త్వరలోనే జరగనున్న తరువాయి 2 వ పేజీలో...



3

## ఈ కలెక్టర్ సారు.. కాస్త పెడుసు!

**వరుస వివాదాల్లో రాజన్న సిరిసిల్ల కలెక్టర్**

**ప్రజాపాలన కార్యక్రమానికి ఆలస్యంగా హాజరు**

**అహసనం వ్యక్తం చేసిన విప్ ఆది శ్రీనివాస్**

**సీఎంవోకు ఫిర్యాదు చేసినట్లు సమాచారం**

**మరో అంశంలో హైకోర్టుకు గైర్హాజరు**


**ఆగ్రహం వ్యక్తం చేస్తూ కోర్టు వారెంట్ జారీ**

# ఆ రైతులను జైలుకు పంపండి!

**పర్యావరణాన్ని పాడు చేస్తే ఊరుకోలేం**

**మిగతావారైనా దారిలో పడతారు**

**పంట వ్యర్థాల దహనంపై సుప్రీం సీరియస్**



న్యూఢిల్లీ: ఢిల్లీకి పొరుగున ఉన్న రాష్ట్రాల్లో పంట వ్యర్థాలను తగులబెట్టడంపై సుప్రీం కోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. పంట వ్యర్థాలను కాలబెట్టే రైతుల్లో కొందరిని జైలుకు పంపాలని కీలక వ్యాఖ్యలు చేసింది. అలా చేస్తే మిగతావారికి గట్టి సందేశం ఇచ్చినట్లు అవుతుందని వ్యాఖ్యానించింది. పంట వ్యర్థాల దహనంపై దాఖలైన పిటిషన్లపై బుధవారం మరోసారి విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు తీవ్ర స్థాయిలో వ్యాఖ్యలు చేసింది. ఈ అంశంపై అమికస్ క్యూరీ అపరాజిత సింగ్ మాట్లాడుతూ.. పంట వ్యర్థాలను తగలబెట్టకుండా ఉండేందుకు రైతులకు సబ్సిడీలు, వివిధ పరికరాలు అందిస్తున్నట్లు తెలిపారు. అయినప్పటికీ ఉపగ్రహాలు తరువాయి 2 వ పేజీలో...



# నగరం.. చెరువై!





**హైదరాబాద్‌లో కుండపోత.. కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్**

**మియాపూర్‌లో అత్యధికంగా 9.7 సెం.మీ.**

హైదరాబాద్, సెప్టెంబర్ 17 (ఈవార్తలు): భాగ్యనగరాన్ని బుధవారం సాయంత్రం భారీ వర్షం ముంచెత్తింది. అకస్మాత్తుగా కురిసిన కుండపోత వానతో నగరం అస్తవ్యస్తంగా మారింది. పలు ప్రధాన రహదారులు చెరువులను తలపించడంతో ట్రాఫిక్ ఎక్కడికక్కడ స్తంభించిపోయింది. గంటల తరబడి వాహనాలు ముందుకు కదలకపోవడంతో కార్యాలయాల నుంచి ఇళ్లకు వెళ్లే ఉద్యోగులు, ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడ్డారు. నగరంలోని బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, పంజాగుట్ట, గచ్చిబౌలి, మాదాపూర్, మియాపూర్, కూకట్‌పల్లి, శేరిలింగంపల్లి, కొండాపూర్ వంటి ఐటీ కారిడార్ ప్రాంతాలతో పాటు సరూర్ నగర్, కార్వాన్, చాంద్రాయణగుట్ట, సైదాబాద్ తదితర ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. రోడ్లపై పెద్ద ఎత్తున నీరు నిలిచిపోవడంతో వాహనాలు కిలోమీటర్ల మేర నిలిచిపోయాయి. అనేక చోట్ల వాహనాలు నీటిలో చిక్కుకుపోయాయి. దీంతో నగరవాసులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు. వాతావరణ శాఖ లెక్కల ప్రకారం, నగరంలో అత్యధికంగా మియాపూర్‌లో 9.7 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. ఆ తర్వాత లింగంపల్లిలో 8.2 సెం.మీ., హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (హెచ్‌సీయూ)లో 8.1 సెం.మీ., గచ్చిబౌలిలో 6.6 సెం.మీ., చందానగర్‌లో 6.4 సెం.మీ. వర్షపాతం కురిసినట్లు అధికారులు తెలిపారు. పశ్చిమ మధ్య బంగాళాఖాతం నుంచి తెలంగాణ మీదుగా ఏర్పడిన అల్పపీడన ద్రోణి ప్రభావంతోనే ఈ భారీ వర్షాలు కురుస్తున్నాయని వాతావరణ శాఖ అధికారులు వివరించారు. మరోవైపు, జీహెచ్‌ఎంసీ యంత్రాంగం అప్రమత్తమైంది. అత్యవసర సహాయక బృందాలు రంగంలోకి దిగి, రోడ్లపై నిలిచిన నీటిని తొలగించే పనులను చేపట్టాయి. ప్రజలు అనవసరంగా బయటకు రావొద్దని, మ్యాన్‌హోల్స్ వద్ద జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచించారు.

## ప్రజల సంతోషమే ప్రజాపాలన: పొన్నం

సిద్దిపేట, సెప్టెంబర్ 17 (ఈవార్తలు): ప్రజల సంతోషమే ప్రజాపాలన అని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. బుధవారం సిద్దిపేట కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ సాయుధ పోరాట, తెలంగాణ అమరవీరులకు జోహార్లు.. జై తెలంగాణ అంటూ మంత్రి తన ప్రసంగాన్ని ప్రారంభించారు. బైరాన్ పల్లి అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించి వస్తున్నట్లు తెలిపారు. 1948 ఆగస్టు 27న వందలాది మంది అసువులు బాసిన అమరులకు నివాళులర్పించారు మంత్రి. సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ప్రజా పాలన దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. తెలంగాణ ఉద్యమంలో నీళ్ళు, నిధులు, నియామకాలు ప్రజల ఆకాంక్షలతో ఏర్పడిన ప్రభుత్వం రేవంత్ రెడ్డి నాయకత్వంలో వారి ఆశయాలు ముందుకు తీసుకుపోతోందని చెప్పుకొచ్చారు. తెలంగాణ సాధన కోసం సకలజనులు పోరాడారని గుర్తుచేశారు. 2023 డిసెంబర్ 7న అందరి ఆశీర్వాదంతో ప్రజా పాలన ప్రభుత్వం ఏర్పడిందని..ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లో ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించామని తెలిపారు. ఇప్పటి వరకు 200 కోట్లు ఉచిత ప్రయాణాలు దాటాయన్నారు. 'ఆరోగ్య శ్రీ 5 నుంచి 10 లక్షలకు పెంచుకున్నాం. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. 10 సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న రేషన్ కార్డులు అందించాం. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా మహిళా సంఘాల ద్వారా సున్నా వడ్డీ ద్వారా మహిళ పథకాలు అమలు చేస్తున్నాం. ప్రతి పౌరుడు సన్న బియ్యం తినాలని సన్న బియ్యం పంపిణీ చేస్తున్నాం. 9 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయలు రైతు భరోసా 23 వేల కోట్ల రూపాయలు రైతు రుణమాఫీ చేశాం. సన్న వడ్లకి 500 బోనస్ ఇస్తున్నాం. 10 సంవత్సరాలుగా డబుల్ బెడ్ రూం ఇళ్ల కోసం ఎదురు చూశారు.. నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశాం. వెన్యూ ప్రక్షాళన చేస్తూ భూ భారతి తీసుకొచ్చాం. భూగ్రామ పరిపాలన అధికారులను నియమించాం. తెలంగాణ గీతాన్ని రాష్ట్ర గీతంగా పాడుకుంటున్నాం. చరిత్రలో నిలిచే విధంగా పెండింగ్‌లో ఉన్న అమరవీరుల స్థూపాన్ని పూర్తి చేస్తాం.. చాకలి ఐలమ్మ, తొలి తరం, మలితరం ఉద్యమకారులను గుర్తు చేసుకుంటున్నాం. తెలంగాణ కవులను కళాకారులను గౌరవించుకుంటున్నాం' అని మంత్రి వెల్లడించారు. సాధించుకున్న తెలంగాణలో అందరూ సుఖ సంతోషాలతో ఉండేలా ప్రజా పాలన అందిస్తున్నామని చెప్పారు. ప్రభుత్వం ఇస్తున్న కార్యక్రమాలు సూక్ష్మ స్థాయిలో ప్రజలకు చేరాలా అందించాలన్నారు. ముఖ్యమంత్రి చెప్పున్నట్టు గతంలో పేదలకు పంపిణీ చేయడానికి భూములు, నిధులు ఉండేవని.. ఇప్పుడు ప్రభుత్వం ఇవ్వగలిగేది సంపూర్ణ విద్య అని..100 శాతం అక్షరాస్యత అని.. విద్యకు ప్రథమ ప్రాధాన్యత ప్రభుత్వం అందిస్తుందని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు.

# ఈ కలెక్టర్ సారు.. కాస్త పెడుసు!

**వరుస వివాదాల్లో రాజన్న సిరిసిల్ల కలెక్టర్.. ప్రజాపాలన కార్యక్రమానికి ఆలస్యంగా హాజరు**

- **అహసనం వ్యక్తం చేసిన విప్ ఆది శ్రీనివాస్**
- **సీఎంవోకు ఫిర్యాదు చేసినట్లు సమాచారం**
- **మరో అంశంలో హైకోర్టుకు గైర్హాజరు**
- **ఆగ్రహం వ్యక్తం చేస్తూ కోర్టు వారెంట్ జారీ**

హైదరాబాద్/సిరిసిల్ల, సెప్టెంబర్ 17 (ఈవార్తలు): రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మరోసారి వివాదంలో చిక్కుకున్నారు. జిల్లాలో నిర్వహించిన ప్రజా పాలన దినోత్సవ వేడుకల్లో ఆయన వ్యవహరించిన తీరు ప్రోటోకాల్ ఉల్లంఘనగా మారడం చర్చనీయాంశమైంది. నిర్ణీత సమయానికి కలెక్టర్ హాజరు కాకపోవడంతో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ జాతీయ జెండాను ఆవిష్కరించడం గమనార్హం. సిరిసిల్లలో ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని జెండా వందనం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హాజరయ్యారు. అయితే, జిల్లా ప్రథమ పౌరుడైన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాత్రం సమయానికి వేడుకలకు చేరుకోలేదు. ఆయన కోసం అధికారులు, ప్రజాప్రతినిధులు కొంతసేపు వేచి చూశారు. సమయం మించిపోతుండటంతో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కలెక్టర్ లేకుండానే జాతీయ జెండాను ఎగరవేసి వందనం సమర్పించారు. ప్రభుత్వ కార్యక్రమాలలో ఉన్నతాధికారులు సమయపాలన పాటించకపోవడం చర్చనీయాంశంగా మారింది.



**వారెంట్ జారీ చేసిన హైకోర్టు**

ఓ కేసు విషయంలో బుధవారం హైకోర్టుకు హాజరుకావాల్సి ఉన్నప్పటికీ సిరిసిల్ల కలెక్టర్ సందీప్ కుమార్ ఝా గైర్హాజరవ్వడమే కాకుండా ఎలాంటి రిప్లై ఇవ్వకపోవడంపై ఆయనకు హైకోర్టు వారెంట్ ఇష్యూ చేసింది. మిడ్ మానేరులో తన ఇంటిని కోల్పోయినప్పటికీ.. అధికారులు నష్టపరిహారం చెల్లించలేదని రాజన్న సిరిసిల్ల జిల్లా చీర్లవంచ గ్రామానికి చెందిన నిర్వాసితుడు వేల్పుల ఎల్లయ్య గతంలో హైకోర్టును ఆశ్రయించారు. ఈ కేసు విచారించిన హైకోర్టు.. ఎల్లయ్యకు పరిహారం చెల్లించాలని గత జూన్‌లో తీర్పు వెలువరించింది. ఈ మేరకు కలెక్టర్‌కు ఆదేశాలు జారీ చేసింది. కానీ ఎల్లయ్యకు ఎలాంటి పరిహారం చెల్లించలేదు. ఈ నేపథ్యంలో దీనిపై మరోసారి విచారణ చేపట్టిన హైకోర్టు.. ఇవాళ కోర్టుకు హాజరుకావాలని గతంలోనే నోటీసులు పంపించింది. కానీ ఆ నోటీసులకు సందీప్ కుమార్ ఝా ఎలాంటి నోటీసులు ఇవ్వలేదు. పైగా దీనిపై ఎలాంటి సమాధానం కూడా ఇవ్వలేదు. ఈ నేపథ్యంలో సిరిసిల్ల కలెక్టర్ సందీప్ కుమార్ ఝాకు న్యాయమూర్తి వారెంట్ ఇష్యూ చేసినట్లుగా పిటిషనర్ తరఫున న్యాయవాది వెల్లడించారు.

## కేసీఆర్ రావాలంటే.. టైం రావాలి

**సరైన సమయంలో జనంలోకి బీఆర్ఎస్ అధినేత**

**కుడితిలో పడిన ఎలుకల్లా జంపింగ్‌ల పరిస్థితి**

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వెల్లడి**

**సీఎం నియంతలా వ్యవహరిస్తున్నారని విమర్శ**

హైదరాబాద్, సెప్టెంబర్ 17 (ఈవార్తలు): ప్రజల్లోకి ఎప్పుడు రావాలో కేసీఆర్‌కు తెలుసని, సరైన సమయంలో ఆయన ప్రజల్లోకి వస్తారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియంతలా వ్యవహరిస్తున్నారని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో గ్రూప్ 1 అభ్యర్థులు సమావేశం కూడా పెట్టుకోలేని పరిస్థితి నెలకొందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. తనపై కోపంతో సిరిసిల్ల నేతన్నల పొట్ట కొట్టారని, చేనేత పరిశ్రమను అతలాకుతలం చేశారని ఆయన ఆరోపించారు. పార్టీ మారిన ఎమ్మెల్యేల పరిస్థితి కుడితిలో పడిన ఎలుకల్లా ఉందని కేటీఆర్ అభివర్ణించారు. పాలన అద్భుతంగా ఉందనుకుంటే వెంటనే ఉపఎన్నికలు పెట్టాలని, అప్పుడు ఎవరేమిటో తేలిపోతుందని సవాల్ విసిరారు. ఉద్యోగాల కోసం డబ్బులు అడిగారని అభ్యర్థులే చెబుతున్నారని అన్నారు. సమాధానం చెప్పాల్సింది పోయి తమపైకి ఉసిగొల్పితే ఎలాగని ప్రశ్నించారు. మంత్రులకు తెలియకుండానే ముఖ్యమంత్రి కాళేశ్వరం కేసును సీబీఐకి ఇచ్చారని కేటీఆర్ ఆరోపించారు. దీనిని బట్టి కాంగ్రెస్, బీజేపీ మధ్య ఎంత మంచి అవగాహన ఉందో తెలుస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వంలో బంధుప్రీతి లేదని అంటున్నారని, అలాంటప్పుడు సుజన్ రెడ్డి, అమిత్ రెడ్డికి వందల కోట్ల రూపాయలు ఎలా వచ్చాయో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. కోర్టు తీర్పు వచ్చేదాకా అజారుద్దీన్ ఎమ్మెల్సీ కాలేరని అన్నారు. అజారుద్దీన్ క్రికెట్‌లో బాగా కట్‌లు కొట్టేవారని, ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ ఆయనకే పెద్ద కట్ కొట్టిందని వ్యాఖ్యానించారు. ఆయన ఇప్పుడు త్రిశంకు స్వర్గంలో ఉన్నారని ఎద్దేవా చేశారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నిక కోసం ఏడు సర్వేలు చేయించామని, ఆ సర్వేలన్నింటిలోనూ బీఆర్ఎస్ గెలుస్తుందని తేలిందని కేటీఆర్ వెల్లడించారు. కాంగ్రెస్ చేపట్టిన మూడు సర్వేల్లోనూ తామే గెలుస్తామని వచ్చిందని ఆయన అన్నారు. ఆర్ఆర్ఆర్ విషయంలో భారీ కుంభకోణం జరుగుతోందని, ముఖ్యమంత్రి బంధువుల కోసం దక్షిణ భాగం అలైన్‌మెంట్ మారుస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈ కుంభకోణంపై త్వరలో అన్ని వివరాలు బయటపెడతామని ఆయన తెలిపారు.



## విద్యతోనే పేదరిక నిర్మూలన

**అంతర్జాతీయ స్థాయిలో మన విద్య లేదు**

**15 శాతం మంది ఇంజినీరింగ్ విద్యార్థులకే కొలువులు**

**నూతన విద్యావిధానంపై సమీక్షలో సీఎం రేవంత్**

హైదరాబాద్, సెప్టెంబర్ 17 (ఈవార్తలు): పేదరిక నిర్మూలన జరగాలంటే విద్య ఒక్కటే మార్గమని అన్నారు సీఎం రేవంత్ రెడ్డి. తెలంగాణ నూతన విద్యా విధానం సమీక్ష నిర్వహించారు. నూతన విద్యా విధానం పైన విద్యావేత్తలు, నిపుణులు, యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్లు, ఎంఎల్సీ ల అభిప్రాయాలను తీసుకుంటున్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన.. విద్యా విధానంలో సమూల మార్పులు,ప్రక్షాళన చేస్తామన్నారు. నూతన పాలసీ వల్ల విద్యా విధానంలో మార్పులతో పాటు పేదరిక నిర్మూలన జరగాలన్నారు. గతంలో తెలంగాణ విద్యలో ఉస్మానియా,కాకతీయ యూనివర్సిటీ లు కీలక పాత్ర పోషించాయని చెప్పారు రేవంత్. ఓపెన్ మార్కెట్ కారణంగా అంతర్జాతీయ స్థాయికి మన విద్యా విధానం సరితూగడం లేదన్నారు. ప్రతి సంవత్సరం లక్షా 10 వేల మంది ఇంజనీరింగ్ విద్యార్థులు ఉత్తీర్ణులు అవుతున్నారు . వారిలో 15 శాతం మందికి మాత్రమే ఉద్యోగాలు పొందుతున్నారు. విద్యలో ప్రభుత్వ పాత్ర తగ్గిపోతుంది. విద్యాశాఖకు 21 వేల కోట్లు కేటాయిస్తే అందులో 98 శాతం జీతాలకే ఖర్చు అవుతుంది . విద్యా విధానంలో సమూల మార్పులు తీసుకురావడంమే నా ధ్యేయం. అందుకు కావాల్సిన సలహాలు,సూచనలు ఇవ్వాలి. 73 లక్షల మంది యువతకు మంచి భవిష్యత్తు ఇవ్వాలన్నదే నా లక్ష్యం. దేశ విద్య విధానాన్ని మార్చేలా తెలంగాణ కొత్త విద్యా విధానం ఉండాలి. పిల్లల భవిష్యత్తు కోసం ప్రణాళిక బద్దంగా పనిచేయాలి. స్కూల్ ఎడ్యుకేషన్ లో లోపాలు ఉన్నాయి. 11 వేల ప్రైవేట్ స్కూల్స్ లో 34 లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారు. 27 వేల ప్రభుత్వ పాఠశాలల్లో 18 లక్షల మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. విద్య కోసం తీసుకునే రుణాలను ఎఫ్ఆర్బీఎం పరిధి నుంచి మినహాయింపు ఇవ్వాలని కేంద్ర ఆర్థిక మంత్రిని కోరాను. 1 నుంచి 12 తరగతుల వరకు సమూల మార్పులు రావాలి. విద్య విషయంలో సమాజానికి మేలు జరుగుతుందంటే రాజకీయంగా ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోవడానికైనా సిద్ధమని అన్నారు.

## నిరుద్యోగులకు అండగా ఉంటా: రాజగోపాల్ రెడ్డి

గన్‌పార్క్/హైదరాబాద్, సెప్టెంబర్ 17 (ఈవార్తలు): రాష్ట్రంలో ఉద్యోగాల భర్తీ కోసం నిరుద్యోగ యువత చేస్తున్న డిమాండ్లకు మద్దతు పలుకుతున్నానని అధికార కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తెలిపారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీల ప్రకారం ప్రభుత్వ శాఖల్లో ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా గన్‌పార్క్‌లోని అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. నిరుద్యోగుల ఆందోళన సరైనదేనని పేర్కొన్న రాజగోపాల్ రెడ్డి, వారికి దారి చూపి, కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని స్పష్టం చేశారు. అమరవీరుల సాక్షిగా తాను యువతకు అండగా నిలుస్తానని, వారి సమస్యలు వినడానికి తానే స్వయంగా వస్తానని భరోసా ఇచ్చారు. నిరుద్యోగుల నిరసనలకు తన పూర్తి మద్దతు ఉంటుందని ఆయన ప్రకటించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించడంలో యువత పోషించిన పాత్రను ఆయన గుర్తుచేశారు. రాష్ట్రంలో యువత తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రూప్–1 పరీక్షల్లో జరిగిన అవకతవకలతో పాటు, నిరుద్యోగులు ఎదుర్కొంటున్న ఏ సమస్యనైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. తెలంగాణ ప్రజలకు ఎలాంటి అన్యాయం జరగకూడదన్న ఉద్దేశంతోనే సోనియాగాంధీ ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చారని, ఆ స్ఫూర్తితోనే యువతకు న్యాయం జరగాలని రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు.



## రజాకార్ పాలనకు విముక్తి

**సెప్టెంబర్ 17 దేశంలోనే చరిత్ర.. కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్**

పరేడ్ గ్రౌండ్స్/హైదరాబాద్, సెప్టెంబర్ 17 (ఈవార్తలు): దేశ చరిత్రలో సెప్టెంబర్ 17 చారిత్రాత్మకమైన రోజు అని, ఆ రోజే రజాకార్ పాలనకు విముక్తి లభించిందని కేంద్ర రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ అన్నారు. సికింద్రాబాద్‌లోని పరేడ్ మైదానంలో బుధవారం కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సైనిక అమరవీరుల స్తూపానికి, సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహానికి ఆయన నివాళులర్పించారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించి, త్రివిధ దళాల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా రాజ్‌నాథ్ సింగ్ ప్రసంగిస్తూ, నిజాం పాలనలో రజాకార్ల దుశ్చర్యలకు వ్యతిరేకంగా ప్రజలు తిరుగుబాటు చేసిన చారిత్రాత్మక సందర్భానికి సెప్టెంబర్ 17వ తేదీ ఒక గుర్తుగా నిలుస్తుందన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ యొక్క సమర్థ నాయకత్వం కారణంగానే హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనమైందని ఆయన గుర్తుచేశారు. నిజాం పాలనలో రజాకార్లు పాల్పడిన అకృత్యాలు అసంఖ్యాకమని, వారి ఆగడాలతో విసిగిపోయిన ప్రజలు తిరుగుబాటు చేశారని ఆయన పేర్కొన్నారు. భారత ప్రభుత్వం చేపట్టిన 'ఆపరేషన్ పోలో' దేశ చరిత్రలో ఒక గొప్ప అధ్యాయమని, ఆనాడు నిజాం రాజు ఓటమిని అంగీకరించి సర్దార్ పటేల్ ముందు తలవంచారని ఆయన గుర్తు చేశారు. 1947లో భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన సమయంలో అనేక రాజ్యాలు ఉండటం వల్ల దేశ సమైక్యతకు ఆటంకం ఏర్పడిందని రాజ్‌నాథ్ అభిప్రాయపడ్డారు. అయితే, అఖండ భారత్ నినాదంతో సర్దార్ పటేల్ ముందుకు సాగి సంస్థానాలను విలీనం చేశారని ఆయన కొనియాడారు.

## సోషల్ వాణి



ఈ అద్దంకి దయాకర్ పదవి కోసం ఎంతకైనా దిగజారుతాడు. పొద్దున లేస్తే కేసీఆర్ మీద, కేటీఆర్ మీద, హరీశ్ రావు మీద అబద్ధాలతో రెచ్చిపోయే ఈయన.. ఆ మధ్య తనకు ఎమ్మెల్సీ పదవి కోసం రేవంత్ రెడ్డి దగ్గరకు పోయినప్పుడు.. నాకు కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి చెప్తే కానీ నీకు ఎమ్మెల్సీ ఇయ్యలేనని రేవంత్ రెడ్డి అన్నాడట. కొన్ని రోజులు తన ఎమ్మెల్సీ పదవికి అడ్డు పడుతున్నాడని కోమటి రెడ్డి మీద కోపం పెంచుకొని అనరాని మాటలు అన్నాడు. అది అందరికీ తెలుసు. ఆ తరువాత మళ్ళీ రేవంత్ రెడ్డిని బతిమాలాడుకున్నాడట. రేవంత్ రెడ్డి రెండో మాట మాట్లాడకుండా పోయి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి కాళ్ళు పట్టుకో.. వెంటనే ఇస్తా అన్నాడట.అద్దంకి దయాకర్ వేరే ఆలోచన లేకుండా నలుగురు చూస్తున్నారు అని కూడా లేకుండా కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి కాళ్ళు మొక్కిండట. ఎమ్మెల్సీ పదవి కోసం, ఆఫ్టాల్ ఎమ్మెల్సీ పదవి కోసం దళిత బహుజనుల ఆత్మాభిమానాన్ని కోమటిరెడ్డి, రేవంత్ రెడ్డి కాళ్ళ దగ్గర తాకట్టు పెట్టిన బానిస వీడు. బీఆర్ఎస్ మీద, బీఆర్ఎస్ నేతల మీద నోటికి ఎంత వస్తే అంత వాగుతున్నాడు. ఇదేంది అని ప్రశ్నిస్తే ఇన్‌బాక్స్‌లోకి వచ్చి బెదిరింపులకు పాల్పడుతున్నాడు.

- రఘువీర్ రాథోడ్



## నిజాం నుంచి తెలంగాణకు విముక్తి

మల్యాల, సెప్టెంబర్ 17 (ఈవార్తలు): నిజాం పాలన నుంచి తెలంగాణకు విముక్తి లభించిన చారిత్రక దినం సెప్టెంబర్ 17 అని మల్యాల మండల బీజేపీ శ్రేణులు తెలిపాయి. విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం మండల కేందర్ంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, మహనీయుల చిత్రపటాలకు నివాళి అర్పించారు. నిజాంపాలన నుంచి తెలంగాణ విముక్తి పొందిన చారిత్రక సందర్భాన్ని వారు గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో బొట్ల ప్రసాద్, జనగాం రాములు, బండారి రాజు, గుండేటి గంగారాం, నీలం రవి, డిండిగాల శ్రీనివాస్, రుత్త కిషన్, డబ్బు గోవర్ధన్, పులి సంకీర్త్, ముకుందు గంగాధర్, ముత్యాల మధు, గంగాధర్, ఆగంతపు నరేశ్, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.



## స్థానికంలో గెలుపే లక్ష్యం: బీఆర్ఎస్

పెగడపల్లి, సెప్టెంబర్ 17 (ఈవార్తలు): రాబోయే స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పెగడపల్లి మండల బీఆర్ఎస్ నాయకులు పిలుపునిచ్చారు. రాంబద్రునిపల్లి గ్రామంలో పార్టీ పెగడపల్లి మండల అధ్యక్షుడు లోక మల్లారెడ్డి ఆధ్వర్యంలో పార్టీ విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని అన్నారు. బీఆర్ఎస్ పాలనలో చేసిన అభివృద్ధిని ప్రజల వద్దకు చేర్చాలని సూచించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



## సిరిసిల్లలో ఘనంగా ప్రజాపాలన దినోత్సవం

రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 17 (ఈవార్తలు): రాజన్న సిరిసిల్ల జిల్లాలో ప్రజాపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జిల్లా పోలీస్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. జాతీయ జెండాను ఎగురవేసి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలపై ప్రజలకు వివరించారు.



## కాంగ్రెస్ ఆఫీస్‌లో ప్రజాపాలన దినోత్వం

పెగడపల్లి, సెప్టెంబర్ 17 (ఈవార్తలు): తెలంగాణకు కాంగ్రెస్ పార్టీ స్వేచ్ఛ స్వాతంత్రాలు ప్రసాదించిందని పెగడపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం సెప్టెంబర్ 17 సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి రాములు గౌడ్ మాట్లాడుతూ 1947 ఆగస్టు 15వ తేదీన దేశానికి స్వాతంత్రం వచ్చినా, తెలంగాణకు స్వాతంత్రం రాక నిజాం పాలనలో మగ్గిపోతున్న సందర్భంలో అప్పటి ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ నేతృత్వంలో అప్పటి హోంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ అధ్యక్షతన నిజాం పాలనపై, రజాకర్ల దురాగతాలపై సైనిక చర్య జరిపి తెలంగాణకు కాంగ్రెస్ స్వేచ్ఛ స్వతంత్రాలను ప్రసాదించిందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నీరటి రాజకుమార్, కస్తూరి మల్లేశం, ఓరుగల శ్రీనివాస్, చెట్ల కిషన్, భాస్కర్, ముంజ మహిపాల్, కాంగ్రెస్ ముఖ్య నాయకులు, వివిధ విభాగాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## సీఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు క్షీరాభిషేకం

మల్యాల, సెప్టెంబర్ 17 (ఈవార్తలు): మల్యాల మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చిత్రపటాలకు కాంగ్రెస్ నాయకులు క్షీరాభిషేకం నిర్వహించారు. చొప్పదండి నియోజకవర్గంలోని అర్నకొండ గ్రామం నుంచి మల్యాల క్రాస్ రోడ్ వరకు సింగిల్ రోడ్డును డబుల్ రోడ్డు గా విస్తరించడానికి రూ.50 కోట్లు మంజూరు చేసినందుకుగానూ సీఎంకు, ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు దొంగ ఆనంద రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని మల్లీశ్వరి శ్రీనివాస్ గౌడ్ , దారం ఆదిరెడ్డి, వెలుమ లక్ష్మారెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు శనిగరపు తిరుపతి, చంద్రశేఖర్, మ్యక లక్ష్మణ్, ఆగంతపు వంశీధర్, వీరబత్తిని ప్రసాద్, దిండు ప్రవీణ్, ఎండీ ఇమామ్, ముత్యాల నరసింహారెడ్డి, నాగులపేట సంజీవ్, మిలిటరీ శ్రీనివాస్, కటుకూరి తిరుపతి, పొన్నం మల్లేశం, చెట్టుపల్లి నరేశ్, జంగిలి హనుమంతు, తీపిరెడ్డి కిషన్ రెడ్డి, గుర్రం వెంకన్న, షేక్ హుస్సేన్, నక్క అనిల్, బండి రవి, బాలె శ్రీనివాస్, నల్లపు మల్లేశం, నరసయ్య, ముప్పారపు సాగర్ తదితరులు పాల్గొన్నారు.



## శిల్పకళ, వాస్తుశిల్పి మూలపురుషుడు విశ్వకర్మ

**జగిత్యాల కలెక్టరేట్‌లో ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు**

**పాల్గొన్న బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్**

జగిత్యాల టౌన్, సెప్టెంబర్ 17 (ఈవార్తలు): శిల్పకళ, వాస్తుశిల్పి మూలపురుషుడు విశ్వకర్మ అని బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ అన్నారు. బుధవారం జగిత్యాల జిల్లా సమీకృత భవన సముదాయం లో శిల్పకళ, వాస్తు శిల్పి విశ్వకర్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్‌తో కలిసి నిరంజన్.. విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ 'విశ్వకర్మ జయంతి అనేది కళలు, శిల్పకళ, మరియు వాస్తుశిల్పానికి ప్రతీక. ఆయన సృష్టికర్త కాబట్టి, ఇంజనీర్లు, వాస్తుశిల్పులు, చేతివృత్తులవారు, మెకానిక్‌లు, మరియు ఫ్యాక్టరీ కార్మికులు ఈ పండుగను గొప్పగా జరుపుకోవాలి. నేటి ఆధునిక ప్రపంచంలో, ఇంజనీర్లు, యంత్రాల రూపకర్తలు, సాంకేతిక నిపుణులు విశ్వకర్మను ఆదర్శంగా భావించాలి. శారీరక శ్రమకు, సృజనాత్మకతకు, మరియు వృత్తిపరమైన నైపుణ్యానికి గౌరవం ఇవ్వాలని మన పనిలో విజయం సాధించడానికి విశ్వకర్మ ఆశీస్సులు ఉండాలి' అని తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బీఎస్ లత, రాజా గౌడ్, బీసీ సంక్షేమ అధికారిణి సునీత, అధికారులు పాల్గొన్నారు.

# విశాఖకు గూగుల్

**హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఏపీ మా నినాదం**

**మహిళా ఆరోగ్యమే కుటుంబానికి బలమైన పునాది**

**రాష్ట్రంలోని ప్రతీ కుటుంబానికీ రూ.2.5 లక్షల ఆరోగ్య భీమా**

**ప్రజారోగ్యంపై రాష్ట్రం చేస్తున్న వ్యయం రూ.20 వేల కోట్లు**

**విశాఖలో స్వస్త్ నారీ-సశక్త్ పరివార్**

**అభియాన్ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు**




వైజాగ్, సెప్టెంబర్ 17(ఈవార్తలు): ఆరోగ్యం విషయంలో ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా వ్యవహరించాలని, ప్రజారోగ్యానికి ఎన్డీఏ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. విశాఖలో ఏర్పాటు చేసిన స్వస్త్ నారీ-సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తో కలిసి ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ప్రధాని మోదీ ప్రసంగాన్ని లైవ్‌లో వీక్షించారు. అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. "పేదల అభ్యున్నతి, మహిళల ఆరోగ్యం పై ప్రధాని మోదీ ప్రత్యేక దృష్టి పెట్టారు. మోదీ పుట్టినరోజు సందర్భంగా ఆయన సుదీర్ఘకాలం ప్రధానిగా ఉండి మంచి పాలన అందించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. నరేంద్ర మోదీ నాయకత్వంలో 11 ఏళ్లలో మనదేశం 4వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా తయారైంది. 2038 నాటికి ప్రపంచంలో రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి నెంబర్ వన్ గా తయారవుతుంది. వికసిత్ భారత్ కల సాకారంతో పేదరిక నిర్మూలన మనం చూడబోతున్నాం. జీఎస్టీ సంస్కరణలతో ప్రజల కొనుగోలు శక్తి పెరుగుతుంది. అలాగే దేశానికి సమర్థవంతమైన ఆర్థిక మంత్రిగా నిర్మలా సీతారామన్ పనిచేస్తున్నారు. మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే ఆ కుటుంబం అంతా ఆరోగ్యంగా ఉంటుంది. తద్వారా రాష్ట్రం బాగుంటుంది. మంచి ఆరోగ్యం కోసం చక్కెర, ఉప్పు, నూనె వాడకాలను తగ్గించాలని కోరుతున్నాను. కేంద్ర ప్రభుత్వం స్వస్త్ నారీ - సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ప్రతి మహిళ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి. ఇవాల్టి నుంచి అక్టోబర్ 2 తేదీ వరకూ 15 రోజుల పాటు వైద్య పరీక్షలు నిర్వహిస్తాం. రాష్ట్రమంతటా 13,944 హెల్త్ క్యాంపులు నిర్వహిస్తున్నాం. తల్లిబిడ్డా ఆరోగ్య రక్షణ కోసం కార్డులు జారీ, గర్భిణీ స్త్రీల సంరక్షణతో పాటు పిల్లలకు టీకాలు వేయడంపై దృష్టి పెట్టాం. రక్తహీనత, పౌష్టికాహారంపై అవగాహన కల్పిస్తాం. హైబీపీ, షుగర్, ఓరల్ క్యాన్సర్, బ్రెస్ట్ క్యాన్సర్, సర్వైకల్ క్యాన్సర్, టీబీ తదితర అన్నిరకాల వైద్య పరీక్షలు ఈ కార్యక్రమంలో ఉచితంగా చేస్తాం. గైనకాలజీ, ఈఎన్‌టీ, నేత్ర, డెర్మటాలజీ, సైకియాట్రీ, డెంటల్ సర్జన్, పీడియాట్రిషన్ డాక్టర్లు ఈ శిబిరాల్లో వైద్య సేవలు అందిస్తారు" అని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.

### ప్రజారోగ్యానికి ప్రాధాన్యం

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజారోగ్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నాయని సీఎం చంద్రబాబు తెలిపారు. ఈ ఏడాది ఆరోగ్యరంగానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.19,264 కోట్ల వ్యయం చేస్తోందని తెలిపారు. దీనిపై మాట్లాడుతూ.. "ఇంట్లో ఎవరికి ఆరోగ్యం బాగో లేకపోయినా ఆ కుటుంబమంతా ఇబ్బంది పడుతుంది. నేటి కాలంలో వైద్య ఖర్చుల కంటే ఆస్పత్రి ఖర్చులే ఎక్కువయ్యాయి. అందుకే ప్రతి కుటుంబానికి యూనివర్సల్ హెల్త్ ఇన్సూరెన్స్ స్కీమ్ తీసుకువచ్చాం. రాష్ట్రంలో అందరికీ రూ.2.5 లక్షల వరకూ ఉచితంగా ఆరోగ్య భీమా కల్పిస్తున్నాం. పేదలకు రూ.25 లక్షల వరకూ వైద్య చికిత్సలకు అయ్యే ఖర్చును ఎన్టీఆర్ వైద్యసేవా ట్రస్టు భరిస్తుంది. ఈ రోజు నుంచి వచ్చే నెల 16 వరకు 8వ రాష్ట్రీయ పోషణ మాసంగా పాటిస్తున్నాం. ప్రత్యేక థీమ్‌తో ఆరోగ్య పద్ధతులను పాటించేలా చూస్తున్నాం. రాష్ట్రంలోని ప్రతీ ఒక్కరి ఆరోగ్య రికార్డులను డిజిటల్‌గా రూపొందించేందుకు టాటా, గేట్స్ ఫౌండేషన్‌తో కలిసి ప్రాజెక్ట్ సంజీవని చేపట్టాం. విశాఖలోని మెడ్ టెక్ జోన్ ద్వారా వైద్య పరికరాలు ఉత్పత్తి అవుతున్నాయి. ఇవి ప్రపంచవ్యాప్తంగా ఎగుమతి అవుతున్నాయి". అని సీఎం అన్నారు.

### మహిళాభ్యున్నతికి కట్టుబడి ఉన్నాం

మహిళలకు ఓ వైపు సంక్షేమం అందిస్తూనే మరోవైపు వారి ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టామని ముఖ్యమంత్రి తెలిపారు. ఇంట్లో ఎందరు పిల్లుంటే వారందరికీ తల్లికి వందనం ఇచ్చాం. దీపం పథకం కింద మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందిస్తున్నాం. స్త్రీ శక్తి కింద మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించాం. డ్వాక్రా , మెప్మా సంఘాలతో మహిళల ఆర్థిక స్థితిగతులు మార్చాం. డ్వాక్రా మహిళల పొదుపు రూ. 20 వేల కోట్ల పైనే ఉంది. డ్వాక్రా రుణాలు కట్టని వారు 2 పర్సంట్ మాత్రమే ఉన్నారంటే వారి ఆర్థిక క్రమశిక్షణ ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. లక్షమంది మహిళలను లక్షాధికారులను చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. మొదటిసారిగా ఎన్టీఆర్ మహిళలకు ఆస్తిలో హక్కు ఇవ్వగా...ప్రధాని మోదీ మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు కల్పించారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. విశాఖ వాసులది మంచి మనసు. హుద్ హుద్ విపత్తు సమయంలో వారు చూపిన చొరవ , సేవను నేను మర్చిపోలేను. విశాఖ బెస్ట్ సిటీ అని నేను ఎక్కడికి వెళ్లినా చెబుతాను. దేశంలోనే మహిళలకు సురక్షిత ప్రాంతం విశాఖ. విశాఖకు త్వరలో గూగుల్ వస్తోంది. భవిష్యత్ లో దేశంలోనే గొప్ప నగరంగా విశాఖ తయారుచేస్తామని సీఎం చంద్రబాబు అన్నారు.

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న యోగి

**దిశా పటానీ ఇంటి వద్ద**


**కాల్పుల ఘటన.. ఇద్దరు నిందితుల ఎన్‌కౌంటర్**

లక్నో: బాలీవుడ్ నటి దిశా పటానీ నివాసం వద్ద ఇటీవల జరిగిన కాల్పుల ఘటన కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఇద్దరు నిందితులు పోలీసుల ఎన్‌కౌంటర్‌లో హతమయ్యారని ఢిల్లీ పోలీసులు ధృవీకరించారు. ఉత్తరప్రదేశ్‌లోని బరేలీలో దిశా పటానీ ఇంటి వద్ద కాల్పుల కలకలం రేపిన విషయం విదితమే. కాల్పులకు పాల్పడిన వారిని ఎక్కడ ఉన్నా పట్టుకుంటామని ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ హామీ ఇచ్చిన మరుసటి రోజే ఈ ఘటన చోటుచేసుకుంది. ఘజియాబాద్‌లోని ట్రోనికా సిటీలో ఇద్దరు నిందితులు ఉన్నట్లు ఉత్తర ప్రదేశ్ స్పెషల్ టాస్క్‌ఫోర్స్, ఢిల్లీ పోలీసుల సంయుక్త బృందం గుర్తించింది. వారిని అదుపులోకి తీసుకునే క్రమంలో ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన ఇద్దరినీ ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ వారు మృతి చెందారు. వారిని రవీంద్ర, అరుణ్‌లుగా పోలీసులు గుర్తించారు. వారు రోహిత్ గోదారా - గోల్డీ బ్రార్ ముఠా సభ్యులని పోలీసులు తెలిపారు. ఘటనా స్థలం నుంచి తుపాకులు, పెద్ద మొత్తంలో బుల్లెట్లు స్వాధీనం చేసుకున్నారు. దిశా సోదరి ఖుష్బూ పటానీ ఒక వర్గం మనోభావాలు దెబ్బతినేలా వ్యాఖ్యలు చేశారన్న కారణంగా ఈ కాల్పుల ఘటన జరిగినట్లు తెలుస్తోంది. ఈ ఘటనకు తామే బాధ్యులమని గోల్డీ బ్రార్ గ్యాంగ్ ప్రకటించుకుంది.

# సీఎం సారూ.. కనికరించరూ!

**పది రోజులుగా జర్నలిస్టుల రిలే దీక్షలు**

**సొంతింటి కల కోసం రాజీలేని పోరాటం**




నిజాంపేట, సెప్టెంబర్ 17 (ఈవార్తలు): సొంతింటి కోసం 20 ఏళ్లుగా ఎదురుచూసున్న జర్నలిస్టులవైపు సీఎం రేవంత్ దృష్టి సారించాలని జేఎన్‌జే హౌజింగ్ సొసైటీ సభ్యులు వేడుకుంటున్నారు. గత పది రోజులుగా నిరాహార దీక్ష కొనసాగిస్తున్న సీనియర్ జర్నలిస్టు హసన్ షరీఫ్‌కు సంఘీభావం తెలుపుతూ, తమ అభ్యర్థనను సీఎం వద్ద ఉంచుతున్నారు. పదో రోజున హసన్ షరీఫ్ కు మద్దతుగా సీనియర్ ఫోటో జర్నలిస్ట్ బాల స్వామి, సీనియర్ కెమెరామెన్ నాగేశ్వరరావు సంఘీభావం తెలిపి నిరాహార దీక్షలో కూర్చున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. 'రవీంద్ర భారతి వేదికగా సీఎం రేవంత్ స్థలాల మెమో ఇచ్చారని, కానీ సుప్రీంకోర్టు తీర్పుతో దిక్కుతోచని స్థితిలో పడ్డ తమను ఆదుకోవాల'ని వేడుకుంటున్నారు. 30, 40 ఏళ్ల జర్నలిజం కెరీర్‌లో తాము సంపాదించుకున్నదేమీ లేదని, వృద్ధాప్యంలోనైనా తమకు సొంతిల్లే భరోసా అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. సొసైటీ కమిటీ నిర్వాకం వల్లే ఈ దీనస్థితికి చేరుకున్నామని తెలిపారు. సీఎం చొరవ తీసుకుని పేద జర్నలిస్టులను ఆదుకోవాలని కోరుతున్నారు.



## 15 రోజులు స్వస్థ్ నారీ స్వశక్తి కార్యక్రమాలు

**అక్టోబర్ 2 వరకు కార్యక్రమాలు నిర్వహణ**

**జగిత్యాల కలెక్టర్ సత్యప్రసాద్ వెల్లడి**

జగిత్యాల టౌన్, సెప్టెంబర్ 17 (ఈవార్తలు): స్వస్థ్ నారీ స్వశక్తి కార్యక్రమాలను 15 రోజుల పాటు నిర్వహించనున్నట్లు జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ తెలిపారు. అక్టోబర్ 2 వరకు కార్యక్రమాలు కొనసాగుతాయని వెల్లడించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కేంద్రంలోని మాతా శిశు సంరక్షణ కేంద్రంలో స్వస్థ్ నారి స్వశక్తి పరివార్ అభియాన్ పై జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ శిశు సంక్షేమ పంచాయతీరాజ్ తదితర శాఖల అధికారులతో కార్యక్రమంలో పాల్గొన్నారు. పోషణ మహోత్సవం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పిల్లలో, గర్భిణుల్లో పోషకాహార లోపాన్ని నివారించేందుకు, రక్తహీనతను తగ్గించేందుకు ప్రజల్లో చైతన్యం కలిగించాలని, పోషణ అభియాన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. "వోకల్ ఫర్ లోకల్" నినాదంతో గ్రామీణ ఉత్పత్తులను ప్రోత్సహించి చిన్నపిల్లలకు మెరుగైన ఆహారపు అలవాట్లుఅలవర్చే విధంగా తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. మహిళలకు వచ్చే హైపర్ టెన్షన్, డయాబెటిస్, సర్వైకల్ క్యాన్సర్, బ్రెస్ట్ క్యాన్సర్, అనీమియా, టీబీ వంటి వ్యాధులను ప్రాథమిక స్థాయిలో గుర్తించి పరీక్షలను నిర్వహించి, సూచనలు ఇవ్వాలని తెలిపారు.కార్యక్రమంలో జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, ఎంసిహెచ్ సూపరింటెండెంట్ కృష్ణమూర్తి, జిల్లా వైద్యాధికారి ప్రమోద్ కుమార్, డీడబ్ల్యూవో నరేశ్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## ధర్మపురికి మాస్టర్ ప్లాన్

**ఆగమ శాస్త్రం ప్రకారం ఆలయ పునఃనిర్మాణం**

**దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్**

**గోదావరి పుష్కరాల ప్రణాళికపై, ప్రాథమిక సమీక్ష**

ధర్మపురి, సెప్టెంబర్ 17 (ఈవార్తలు): జగిత్యాల జిల్లాలో ప్రధాన పుణ్యక్షేత్రం ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయ పునఃనిర్మాణం కోసం మాస్టర్ ప్లాన్ రూపొందించనున్నట్లు దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ తెలిపారు. బుధవారం ధర్మపురిలో పర్యటించిన ఆమె.. 2027 జూలైలో రానున్న గోదావరి పుష్కరాలను దక్షిణ భారత కుంభమేళాగా ఘనంగా నిర్వహించేందుకు ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. గోదావరి తీరం వెంట ఉన్న ప్రధాన ఆలయాల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యతనిచ్చి మాస్టర్ ప్లాన్ రూపొందించాలని చెప్పారు. అదే క్రమంలో పుష్కరాల ఏర్పాట్లు, రాబోయే భక్తుల రద్దీని అంచనా వేసుకొని మౌలిక వసతులు కల్పించాలని సూచించారు. పుష్కర స్నానాలు ఆచరించేందుకు వచ్చే లక్షలాది భక్తులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా తగు సదుపాయాలు కల్పించేందుకు ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని చెప్పారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ మాట్లాడుతూ.. పుష్కరాల కోసం శాశ్వతమైన మౌలిక వసతులు, అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో ప్రవేశించే గోదావరి నది తీరం వెంట ప్రాంతాల్లో పుష్కర ఘాట్లను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంటుందని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, ఆర్డీవో, సంబంధిత అధికారులతో కలిసి మంత్రి అడ్లూరి, శైలజ రామయ్యర్ పుష్కర ప్రాంతాలను, కోనేరు, ఆలయ పరిసరాలు, కోటిలింగాల పుష్కర ఘాట్లను పరిశీలించారు.


## పెగడపల్లి ఎంపీడీవో ఆఫీస్‌లో వేడుకలు

పెగడపల్లి, సెప్టెంబర్ 17 (ఈవార్తలు): ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం పెగడపల్లి ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో వేడుకలు నిర్వహించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్ రెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో ఆర్ ఐ శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు, మాజీ సర్పంచ్ మెరుగు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు





## పుతిన్‌కు మోదీ బర్త్ డే విషెస్



న్యూఢిల్లీ/మాస్కో: ఉక్రెయిన్ వివాదానికి శాంతియుత పరిష్కారం కనుగొనేందుకు భారత్ అన్ని విధాలా సహకరించడానికి సిద్ధంగా ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పునరుద్ఘాటించారు. తన 75వ పుట్టినరోజు సందర్భంగా రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఫోన్ చేసి శుభాకాంక్షలు తెలిపిన అనంతరం మోదీ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరు దేశాల మధ్య ఉన్న ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసేందుకు కట్టుబడి ఉన్నామని ఆయన స్పష్టం చేశారు. బుధవారం ప్రధాని మోదీకి రష్యా అధ్యక్షుడు పుతిన్ ఫోన్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పుతిన్ మాట్లాడుతూ, "ప్రభుత్వాధినేతగా మీ పనితీరు దేశ ప్రజల నుంచి మీకు గొప్ప గౌరవాన్ని, అంతర్జాతీయ వేదికపై అపారమైన కీర్తిని తెచ్చిపెట్టింది. మీ నాయకత్వంలో భారత్ సామాజిక, ఆర్థిక, శాస్త్ర సాంకేతిక రంగాల్లో అద్భుతమైన ఫలితాలు సాధించింది" అని ప్రశంసించారు. ఇరు దేశాల మధ్య ఉన్న విశేష వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో మోదీ వ్యక్తిగతంగా ఎంతో కృషి చేస్తున్నారని ఆయన కొనియాడారు. పుతిన్ ఫోన్ కాల్‌పై మోదీ 'ఎక్స్' వేదికగా స్పందించారు. "నా మిత్రుడు, అధ్యక్షుడు పుతిన్‌కు ధన్యవాదాలు. మీ ఫోన్ కాల్, పుట్టినరోజు శుభాకాంక్షలకు కృతజ్ఞతలు. ఉక్రెయిన్ వివాదానికి శాంతియుత పరిష్కారం కోసం సాధ్యమైన అన్ని రకాలుగా సహకరించడానికి భారత్ సిద్ధంగా ఉంది" అని తన పోస్టులో పేర్కొన్నారు.

# మోదీ దేవుడు

**బాబా రాందేవ్ ఆసక్తికర వ్యాఖ్యలు.. 75వ పుట్టినరోజు సందర్భంగా పతంజలి సేవా కార్యక్రమాలు**

**10, 12వ తరగతుల టాపర్లకు రూ.50 వేల నగదు బహుమతి ప్రకటన**

**దేశవ్యాప్తంగా 750 ఉచిత వైద్య, ఆరోగ్య శిబిరాల ఏర్పాటు**

**ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 75వ జన్మదినం సందర్భంగా యోగా గురువు, పతంజలి సహ వ్యవస్థాపకుడు బాబా రాందేవ్ ఆయనపై ప్రశంసల వర్షం కురిపించారు. మోదీ ఒక దేవుడిలాంటి వారని, ఋషి అని, పర్వతంలాంటి గొప్ప వ్యక్తిత్వం ఉన్నవారని అభివర్ణించారు. బుధవారం మోదీ పుట్టినరోజు సందర్భంగా ఆయన ఐఏఎన్ఎస్ వార్తా సంస్థతో మాట్లాడారు. "మోదీ ఒక దైవ స్వరూపుడు. ఇలాంటి వ్యక్తులు శతాబ్దానికి ఒకరే పుడతారు. ఆయన సనాతన ధర్మానికి, స్వదేశీ ఉద్యమానికి నిజమైన ప్రచారకర్త. ఆయన ఉద్దేశాలు, విధానాలు, నాయకత్వం కేవలం దేశ శ్రేయస్సు కోసమే" అని రాందేవ్ అన్నారు.**

న్యూఢిల్లీ: వికసిత భారత్ కలను సాకారం చేసేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చారు. ప్రధాని పుట్టినరోజును పురస్కరించుకుని పతంజలి ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా పలు సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు ప్రకటించారు. విద్యా రంగానికి మోదీ ఇస్తున్న ప్రాధాన్యతకు గుర్తుగా, దేశంలోని అన్ని జిల్లాల్లో ప్రతిభావంతులైన విద్యార్థులను సత్కరించనున్నట్లు తెలిపారు. సీబీఎస్ఈ, రాష్ట్ర బోర్డులు, భారతీయ శిక్షా బోర్డు పరిధిలో 10, 12వ తరగతుల్లో మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు రూ. 50,000 చొప్పున నగదు బహుమతి అందిస్తామని వెల్లడించారు. దీంతో పాటు, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే లక్ష్యంతో దేశవ్యాప్తంగా 750 ఉచిత వైద్య, ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఇదే సందర్భంలో, మోదీని 'అవతార పురుషుడు' అంటూ ముఖేష్ అంబానీ చేసిన వ్యాఖ్యలపై రాందేవ్ స్పందిస్తూ, "అది ఆయన భావన. నేను మాత్రం మోదీని భగవంతుడి ఆశీర్వాదంగా భావిస్తాను" అని పేర్కొన్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ శుభాకాంక్షలు తెలపడంపై మాట్లాడుతూ, "ఒకప్పుడు సుంకాలు విధించిన ట్రంప్ ఇప్పుడు శిష్యుడిలా తిరిగి వస్తున్నారు. మోదీ నాయకత్వంలో భారత్ శక్తిని ప్రపంచ నేతలు గుర్తిస్తున్నారు" అని అన్నారు. విపక్షాలు ప్రధాని మోదీ తల్లిని కించపరిచేలా మాట్లాడటంపై ఆయన తీవ్రంగా స్పందించారు. "మోదీ తల్లిని హేళన చేయడం భారత సంస్కృతి కాదు. అలాంటి ప్రవర్తన చాలా అవమానకరం, ఏమాత్రం ఆమోదయోగ్యం కాదు" అని ఆయన విమర్శించారు.

# టారిఫ్‌లు ఉఫ్!

**తట్టుకున్న భారత ఆర్థిక వ్యవస్థ**

**పటిష్ట దేశీయ వినియోగం, జీఎస్టీ సంస్కరణలే కారణం**

**మార్కెట్లను కాపాడుతున్న దేశీయ మ్యూచువల్ ఫండ్స్**

**బ్యాంక్ ఆఫ్ బరోడా నివేదికలో కీలక విశ్లేషణ**




న్యూఢిల్లీ: అమెరికా విధించిన దిగుమతి సుంకాల ప్రభావం భారత ఆర్థిక వ్యవస్థపై పెద్దగా పడలేదని, దేశీయంగా ఉన్న బలమైన ఆర్థిక మూలాలు, పటిష్టమైన వినియోగం, జీఎస్టీ 2.0 సంస్కరణలే దీనికి ప్రధాన కారణమని బ్యాంక్ ఆఫ్ బరోడా తన నివేదికలో వెల్లడించింది. విదేశీ ఇన్వెస్టర్లు అమ్మకాలకు తెగబడినప్పటికీ, దేశీయ ఇన్వెస్టర్లు భారీగా పెట్టుబడులు పెట్టడం మార్కెట్లకు రక్షణ కవచంలా నిలిచిందని విశ్లేషకులు పేర్కొంటున్నారు. బ్యాంక్ ఆఫ్ బరోడా బుధవారం విడుదల చేసిన నివేదిక ప్రకారం, జీఎస్టీలో చేపట్టిన సంస్కరణలు, ఆర్బీఐ ముందుగానే వడ్డీ రేట్లను తగ్గించడం వంటి చర్యలు భారత ఈక్విటీ మార్కెట్ వృద్ధికి దోహదపడ్డాయి. ఈ కారణాల వల్లే విదేశీ ఒడిదొడుకుల నుంచి మార్కెట్లు తట్టుకోగలిగాయని నివేదిక స్పష్టం చేసింది. అమెరికా టారిఫ్‌లు విధించినప్పటికీ, 2025 సంవత్సరంలో సెన్సెక్స్ మార్కెట్ క్యాపిటలైజేషన్ 66.5 బిలియన్ డాలర్ల మేర పెరగడం గమనార్హం. మార్కెట్లు ఇప్పటికే టారిఫ్‌ల అనిశ్చితిని అధిగమించి, దేశ ఆర్థిక వ్యవస్థ బలంపై దృష్టి సారించాయని నివేదిక తెలిపింది. ఈ ఏడాది జనవరి నుంచి ఏప్రిల్ మధ్య కాలంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ టారిఫ్‌లను ప్రకటించినప్పుడు, అమెరికా మార్కెట్లు డౌజోన్స్, ఎస్ అండ్ పీ 500 సూచీలు 6.1 ట్రిలియన్ డాలర్ల మార్కెట్ విలువను కోల్పోయాయి. కానీ, అదే సమయంలో భారత్, హాంగ్‌కాంగ్, బ్రెజిల్, చైనా వంటి దేశాలు సానుకూల రాబడులను నమోదు చేశాయి. జెఫరీస్ గ్లోబల్ హెడ్ ఆఫ్ ఈక్విటీ స్ట్రాటజీ క్రిస్టోఫర్ వుడ్ కూడా ఇదే విషయాన్ని బలపరిచారు. విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు (ఎఫ్‌పీఐలు) భారీగా అమ్మకాలు జరుపుతున్నప్పటికీ, దేశీయ మ్యూచువల్ ఫండ్ల నుంచి వస్తున్న పెట్టుబడుల ప్రవాహం వల్లే ఈ ఏడాది భారత మార్కెట్లు 20-30 శాతం పతనం కాకుండా నిలబడ్డాయని ఆయన అన్నారు. గత 25 నెలలుగా దేశీయ ఇన్వెస్టర్ల నుంచి నికరంగా పెట్టుబడులు వస్తూనే ఉన్నాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి ఐదు నెలల్లోనే వారు ఈక్విటీలలో 37.6 బిలియన్ డాలర్లు పెట్టుబడిగా పెట్టారు. ప్రపంచవ్యాప్తంగా చూస్తే, 2025 మధ్యలో స్టాక్ మార్కెట్లు తిరిగి పుంజుకున్నాయి. టారిఫ్‌లపై 90 రోజుల విరామం, చైనాతో వాణిజ్య యుద్ధానికి తాత్కాలిక విరామం, యూకే, జపాన్ వంటి దేశాలతో అమెరికా ఒప్పందాలు చేసుకోవడం ఇందుకు దోహదపడ్డాయి. అయినప్పటికీ, భారత మార్కెట్ల స్థిరత్వానికి మాత్రం దేశీయ బలమే ప్రధాన కారణంగా నిలుస్తోందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## 75% అటెండెన్స్ తప్పనిసరి

**విద్యార్థులకు సీబీఎస్ఈ కొత్త నిబంధన**

న్యూఢిల్లీ: సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సీబీఎస్ఈ) పరిధిలోని విద్యార్థులకు బోర్డు కీలకమైన నిబంధనను అమల్లోకి తెచ్చింది. ఇకపై వార్షిక పరీక్షలకు హాజరు కావాలంటే విద్యార్థులకు కనీసం 75 శాతం అటెండెన్స్ తప్పనిసరిగా ఉండాలని స్పష్టం చేసింది. ఈ మేరకు తీసుకున్న తాజా నిర్ణయాన్ని అధికారులు వెల్లడించారు. ఇటీవల సీబీఎస్ఈ ఫలితాల వెల్లడికి 'ఇంటర్నేషనల్ అసైన్‌మెంట్'ను తప్పనిసరి చేసింది. అయితే, తరగతులకు సరిగా హాజరుకాని విద్యార్థులు ఈ అసైన్‌మెంట్లను పూర్తి చేయడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు బోర్డు గుర్తించింది. ఈ నేపథ్యంలో, విద్యార్థులు అసైన్‌మెంట్లను సమర్థంగా పూర్తి చేయాలంటే వారికి తగినంత హాజరు శాతం ఉండటం అవసరమని భావించింది. అందుకే, ప్రతి విద్యార్థికి 75 శాతం అటెండెన్స్ నిబంధనను కఠినంగా అమలు చేయాలని నిర్ణయించినట్లు సీబీఎస్ఈ తెలిపింది.

ఇదిలా ఉండగా, కొన్ని రోజుల క్రితం సీబీఎస్ఈ పాఠశాలల్లో విద్యార్థుల భద్రతకు సంబంధించి కూడా ముఖ్యమైన ఆదేశాలు జారీ చేసింది. ప్రతి పాఠశాలలో తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించింది.

## 19 దేశాలపై ట్రంప్ నిషేధం

**స్టూడెంట్ వీసాలపై బ్యాన్**

**వేలాది విద్యార్థుల భవిష్యత్తు అంధకారం**



వాషింగ్టన్: అమెరికాలో ఉన్నత విద్యను అభ్యసించాలన్న వేలాది మంది అంతర్జాతీయ విద్యార్థుల కలలు చెదిరిపోయాయి. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం ఇటీవల 19 దేశాలపై విధించిన ప్రయాణ నిషేధం వారి ఆశలపై నీళ్లు చల్లింది. ఏళ్ల తరబడి కష్టపడి ప్రతిష్ఠాత్మక విశ్వవిద్యాలయాల్లో అడ్మిషన్లు సంపాదించినప్పటికీ, ఈ ఆంక్షల కారణంగా వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తు అంధకారంలోకి జారుకుంది. ముఖ్యంగా ఆఫ్ఘనిస్థాన్, ఇరాన్, మయన్మార్ వంటి దేశాల విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఆఫ్ఘనిస్థాన్‌కు చెందిన 21 ఏళ్ల బహారా సఫూరీ కథ ఇందుకు ఒక ఉదాహరణ. ఇల్లినాయిస్‌లోని ఓ కాలేజీలో బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ చదివేందుకు ఆమె అడ్మిషన్ సాధించింది. కానీ, ప్రయాణ నిషేధం రూపంలో ఊహించని అడ్డంకి ఎదురైంది. "నా కలల గమ్యానికి చేరువయ్యానని అనుకున్న క్షణంలో అంతా తలకిందులైంది. నా ఆశలన్నీ పోయాయి" అని ఆమె తీవ్ర ఆవేదన వ్యక్తం చేసింది. బహారా లాంటి వేలాది మంది విద్యార్థులు ఇదే పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. అమెరికా విదేశాంగ శాఖ గణాంకాల ప్రకారం, గతేడాది ప్రయాణ నిషేధం విధించిన దేశాల నుంచి 5,700 మందికి పైగా విద్యార్థులకు వీసాలు జారీ అయ్యాయి. వీరిలో ఇరాన్, మయన్మార్ విద్యార్థులే అధికం. అయితే, ఈ ఏడాది ఆ ప్రక్రియ పూర్తిగా నిలిచిపోయింది. దీంతో ఇరాన్‌కు చెందిన కెమిస్ట్రీ విద్యార్థి పౌయా కరామీ తన అడ్మిషన్‌ను వాయిదా వేసుకోగా, మయన్మార్‌కు చెందిన మరో విద్యార్థినికి వీసా ఇంటర్వ్యూ రద్దు కావడంతో చేతికొచ్చిన అడ్మిషన్ దూరమైంది. మరోవైపు, భద్రతా కారణాల రీత్యానే ఈ కఠిన నిర్ణయం తీసుకున్నామని ట్రంప్ ప్రభుత్వం సమర్థించుకుంటోంది. కొన్ని దేశాల్లో దరఖాస్తుదారుల పరిశీలన ప్రక్రియ బలహీనంగా ఉందని, వీసా గడువు ముగిసినా తిరిగి వెళ్లని వారి సంఖ్య ఎక్కువగా ఉందని పేర్కొంది. ఈ ఆంక్షల నుంచి గ్రీన్ కార్డ్ హోల్డర్లు, ద్వంద్వ పౌరసత్వం ఉన్నవారికి మినహాయింపు ఉంటుందని తెలిపింది. అయితే, ఈ ఆంక్షలు అమెరికా విశ్వవిద్యాలయాల్లో పరిశోధన, వైవిధ్యంపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతాయని, ప్రపంచంలో అమెరికా ప్రతిష్ఠను దెబ్బతీస్తాయని విద్యావేత్తలు, విమర్శకులు హెచ్చరిస్తున్నారు. దశాబ్దాలుగా అంతర్జాతీయ విద్యార్థులు తమ ప్రతిభతో అమెరికా విద్యావ్యవస్థకు అందించిన సేవలను వారు గుర్తుచేస్తున్నారు.



## కొత్త లుక్‌తో బీఎండబ్ల్యూ చౌక బైక్

**బీఎండబ్ల్యూ జీ 310 ఆర్ఆర్ కొత్త వెర్షన్ రాక**

**పండుగ సీజన్‌కు ముందే లాంచ్ చేసే అవకాశం**

న్యూఢిల్లీ: ప్రముఖ లగ్జరీ వాహన తయారీ సంస్థ బీఎండబ్ల్యూ మోటొరాడ్ భారత మార్కెట్లో తన ఎంట్రీ-లెవల్ సూపర్ స్పోర్ట్ బైక్ జీ 310 ఆర్ఆర్ (జీ 310 ఆర్ఆర్) కు కొత్త హంగులు అద్దనుంది. ఈ బైక్ యొక్క అప్‌డేటెడ్ వెర్షన్‌ను త్వరలో విడుదల చేయనున్నట్లు సూచిస్తూ ఒక టీజర్ చిత్రాన్ని విడుదల చేసింది. పండుగ సీజన్‌ను లక్ష్యంగా చేసుకుని ఈ కొత్త మోడల్‌ను మార్కెట్లోకి తీసుకురావాలని కంపెనీ భావిస్తోంది. ప్రస్తుతం భారత్‌లో బీఎండబ్ల్యూ అందిస్తున్న అత్యంత చౌక బైక్ ఇదే కావడం విశేషం. బీఎండబ్ల్యూ ఇటీవలే జీ 310 ఆర్, జీ 310 జీఎస్ మోడళ్ల అమ్మకాలను నిలిపివేయడంతో ఇప్పుడు జీ 310 ఆర్ఆర్ ఒక్కటే అందుబాటులో ఉన్న ఎంట్రీ-లెవల్ మోడల్. ఈ బైక్‌ను టీవీఎస్ అపాచీ ఆర్ఆర్ 310 ప్లాట్‌ఫామ్‌పైనే అభివృద్ధి చేశారు. ఇటీవలే అపాచీ ఆర్ఆర్ 310 కొత్త అప్‌డేట్‌తో రాగా, ఇప్పుడు దాని స్ఫూర్తితోనే బీఎండబ్ల్యూ జీ 310 ఆర్ఆర్‌లో కూడా మార్పులు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ కొత్త వెర్షన్‌లో బైక్ డిజైన్‌లో పలు మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉంది. ముఖ్యంగా అపాచీలో ఉన్నట్లుగా, అధిక వేగంతో ప్రయాణిస్తున్నప్పుడు మెరుగైన పనితీరు కోసం వింగ్‌లెట్స్ జోడించవచ్చని అంచనా వేస్తున్నారు. దీంతోపాటు బీఎండబ్ల్యూ బ్రాండ్‌కు తగ్గట్లుగా సరికొత్త రంగులు, గ్రాఫిక్స్‌తో బైక్‌ను మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దనున్నారు. డిజైన్‌తో పాటు ఫీచర్ల జాబితాను కూడా పెంచనున్నారు. లాంచ్ కంట్రోల్, కార్నరింగ్ డ్రాగ్ టార్క్ కంట్రోల్, కొత్త జనరేషన్-2 రేస్ కంప్యూటర్, సీక్వెన్షియల్ టర్న్ సిగ్నల్స్, టైర్ ప్రెజర్ మానిటరింగ్ సిస్టమ్ (టీపీఎంఎస్) వంటి అత్యాధునిక ఫీచర్లను ఈ బైక్‌లో అందించే అవకాశం ఉంది. ఇక ఇంజిన్ విషయానికొస్తే ప్రస్తుతం ఉన్న 312 సీసీ వాటర్-కూల్డ్ సింగిల్-సిలిండర్ ఇంజిన్‌నే కొనసాగించనున్నారు. అయితే, దీని పవర్, టార్క్ అవుట్‌పుట్‌ను పెంచనున్నట్లు సమాచారం. ప్రస్తుతం జీ 310 ఆర్ఆర్ 33 హెచ్‌పీ పవర్, 27 ఎన్ఎం టార్క్‌ను ఉత్పత్తి చేస్తుండగా, కొత్త వెర్షన్‌లో టీవీఎస్ అపాచీ ఆర్ఆర్ 310 మాదిరిగా 37 హెచ్‌పీ పవర్, 29 ఎన్ఎం టార్క్‌కు పెంచే అవకాశం కనిపిస్తోంది. లాంచ్ తేదీని కంపెనీ ఇంకా అధికారికంగా ప్రకటించనప్పటికీ, పండుగ సీజన్‌కు ముందే ఈ బైక్ షోరూమ్‌లకు చేరుకుంటుందని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

## మస్క్ కంపెనీలో భారీ కోతలు

**500 మందిని తీసేసి, 20 ఏళ్ల విద్యార్థికి కీలక బాధ్యతలు!**

న్యూయార్క్: ప్రముఖ వ్యాపారవేత్త ఎలాన్ మస్క్‌కు చెందిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కంపెనీ ఎక్స్-ఏఐలో సంచలన పరిణామం చోటుచేసుకుంది. ఒకేసారి 500 మందికి పైగా ఉద్యోగులను తొలగించిన యాజమాన్యం, కేవలం 20 ఏళ్ల వయసున్న యూనివర్సిటీ విద్యార్థికి కీలకమైన విభాగానికి బాధ్యతలు అప్పగించడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. కంపెనీకి చెందిన ప్రతిష్ఠాత్మక 'గ్రోక్' ఏఐ చాట్‌బాట్‌కు శిక్షణ ఇచ్చే డేటా యానోటేషన్ బృందంలో ఈ మార్పులు జరిగాయి. బిజినెస్ ఇన్‌సైడర్ నివేదిక ప్రకారం, సెప్టెంబర్ నెలలో పలు విడతల్లో ఈ భారీ తొలగింపులు జరిగాయి. ఈ కోతలకు ముందు సుమారు 1,500 మంది సిబ్బందితో పనిచేసిన ఈ బృందం, ఇప్పుడు 900 మందికి పరిమితమైంది. గత వారం తొమ్మిది మంది సీనియర్ ఉద్యోగుల స్లాక్ ఖాతాలను కూడా డీయాక్టివేట్ చేశారు. సెప్టెంబర్ 15న జరిగిన ఆల్-హ్యాండ్స్ మీటింగ్‌లో ఇకపై తొలగింపులు ఉండవని యాజమాన్యం హామీ ఇచ్చింది. అయితే, ఆ హామీ ఇచ్చిన కొద్ది గంటల్లోనే మరో 100 మందికి పైగా ఉద్యోగులను తొలగించడం గమనార్హం. ఈ తొలగింపుల అనంతరం డేటా యానోటేషన్ బృందానికి పెన్సిల్వేనియా యూనివర్సిటీ విద్యార్థి అయిన 20 ఏళ్ల డియాగో పాసినీని హెడ్‌గా నియమించారు. పాసినీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత పనితీరును అంచనా వేయడానికి కొత్త పద్ధతులను ప్రవేశపెట్టినట్లు తెలుస్తోంది. ఉద్యోగులతో వన్-టు-వన్ సమావేశాలు నిర్వహించి, వారి పాత్రల ఆవశ్యకతను సమర్థించుకోవాలని కోరుతున్నట్లు సమాచారం.

## భారత్‌కు యూకే ప్రధాని స్టార్మర్

లండన్: భారత్, బ్రిటన్ మధ్య ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేసే దిశగా మరో కీలక ముందడుగు పడనుంది. ఇదే సమయంలో భారత్‌ను ఇబ్బంది పెట్టేందుకు పలు విధాల యత్నిస్తున్న అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కు షాక్ తగలబోతోంది. బ్రిటన్ ప్రధానమంత్రి కీర్ స్టార్మర్ భారత్‌లో పర్యటించేందుకు సిద్ధమవుతున్నారు. అక్టోబర్ నెలలో ఆయన పర్యటన ఉండే అవకాశం ఉందని విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. ఈ పర్యటనలో భాగంగా ముంబైలో జరిగే ప్రతిష్టాత్మక ఫిన్‌టెక్ సదస్సులో ఆయన పాల్గొంటారని తెలుస్తోంది. ఇటీవల భారత ప్రధాని నరేంద్ర మోదీ లండన్‌లో పర్యటించిన సంగతి తెలిసిందే. ఆ పర్యటనలో ఇరు దేశాల మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం, ఫిన్‌టెక్ రంగంలో సహకారంపై కీలక చర్చలు జరిగాయి. ఆ చర్చలకు కొనసాగింపుగా, ఒప్పందాలను మరింత పటిష్ఠం చేసేందుకే స్టార్మర్ భారత్‌కు రానున్నట్లు సమాచారం. వాస్తవానికి ఈ పర్యటన వేసవిలోనే జరగాల్సి ఉన్నప్పటికీ, కొన్ని కారణాల వల్ల వాయిదా పడింది. దీంతో అక్టోబర్ చివరి నాటికి పర్యటన ఉండొచ్చని అంచనా వేస్తున్నారు. గత కొంతకాలంగా ప్రధాని మోదీ, స్టార్మర్ పలుమార్లు సమావేశమయ్యారు. గత జూలైలో మోదీ లండన్ పర్యటన సందర్భంగా బ్రిటన్ రాజు కింగ్ చార్లెస్-3తో కూడా భేటీ అయ్యారు. ఆ సమయంలో మోదీ గౌరవార్థం కింగ్ చార్లెస్ ప్రత్యేక విందును ఏర్పాటు చేశారు. రాబోయే సంవత్సరాల్లో ఇరు దేశాల ఆర్థిక వ్యవస్థలను మరింత బలోపేతం చేయాలని ఇరు దేశాధినేతలు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో స్టార్మర్ పర్యటనకు ప్రాధాన్యత ఏర్పడింది.

## మొక్కు కోసం 151 మేకలను బలిచ్చిన లారీ డ్రైవర్

ధర్మపురి (తమిళనాడు): అనారోగ్యంతో బాధపడుతుండగా అమ్మవారికి మొక్కుకున్నాడో లారీ డ్రైవర్.. తాను కోలుకుని సంపూర్ణ ఆరోగ్యవంతుడిగా మారితే మేకలను బలిస్తానని ప్రత్యేక పూజలు చేశాడు. ఇటీవల కోలుకోవడంతో తన మొక్కును తీర్చుకునేందుకు 151 మేకలను బలిచ్చాడు. తమిళనాడులోని ధర్మపురి జిల్లా అత్తిమరత్తూర్ గ్రామానికి చెందిన లారీ డ్రైవర్ తంగరాజ్ ఈ మొక్కు కోసం రూ. 10 లక్షలు వెచ్చించాడు. ఆరేళ్ల క్రితం అనారోగ్యం బారిన పడిన తంగరాజ్.. ఎన్ని ఆసుపత్రులు తిరిగినా నయం కాకపోవడంతో బి.అగ్రహారంలోని ముత్తు మారియమ్మన్ ఆలయానికి వెళ్లి అమ్మవారికి మొక్కుకున్నాడు. తన ఆరోగ్యం కుదుటపడేలా చేయాలని ప్రత్యేక పూజలు చేశాడు. మంగళవారం ఈ మొక్కును తీర్చుకున్నాడు. ముత్తు మారియమ్మన్ ఆలయ ప్రాంగణంలో 151 మేకలను అమ్మవారికి బలిచ్చి, దర్శనానికి వచ్చిన భక్తులకు విందు భోజనం ఏర్పాటు చేశాడు.

## స్టాక్ మార్కెట్ జోరు

ముంబై: దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం కూడా లాభాల బాటలోనే పయనించాయి. బ్యాంకింగ్, ఆటో, ఐటీ వంటి కీలక రంగాలలోని హెవీవెయిట్ షేర్లలో కొనుగోళ్ల మద్దతుతో సూచీలు లాభాలతో ముగిశాయి. అయితే, అమెరికాతో టారిఫ్ సంబంధిత అంశాలపై చర్చలు కొనసాగుతుండటంతో ఇన్వెస్టర్లు కాస్త ఆచితూచి వ్యవహరించారు. ట్రేడింగ్ ముగిసే సమయానికి బీఎస్ఈ సెన్సెక్స్ 313 పాయింట్లు లాభపడి 82,693.71 వద్ద స్థిరపడింది. అదేవిధంగా, ఎన్ఎస్ఈ నిఫ్టీ 91.15 పాయింట్లు పెరిగి 25,330.25 వద్ద ముగిసింది. ఉదయం సెన్సెక్స్ 82,506.40 వద్ద లాభాలతో ప్రారంభమై, ఇంట్రాడేలో 82,741.95 గరిష్ఠాన్ని తాకింది. రెలిగేర్ బ్రోకింగ్‌కు చెందిన అజిత్ మిశ్రా మాట్లాడుతూ, "మార్కెట్లు బుధవారం పరిమిత శ్రేణిలో కదలాడుతూ స్వల్ప లాభాలతో ముగిశాయి. ఇది సానుకూల ధోరణిని సూచిస్తున్నప్పటికీ, ఇన్వెస్టర్లు అప్రమత్తంగా ఉన్నారని తెలుస్తోంది. నిఫ్టీ ఉదయం మంచి లాభాలతో ప్రారంభమైనా, రోజంతా ఒకే పరిధిలో ట్రేడ్ అయింది" అని తెలిపారు. విధానపరమైన సంస్కరణలపై ఆశలు, దేశీయ పెట్టుబడుల ప్రవాహం మార్కెట్లకు మద్దతునిస్తున్నాయని, అయితే విదేశీ సంస్థాగత పెట్టుబడిదారుల (ఎఫ్ఐఐ) అమ్మకాలు, యూఎస్ ఫెడ్ పాలసీపై నెలకొన్న ఆందోళనలు లాభాలకు కళ్లెం వేశాయని ఆయన వివరించారు. ఇక నేటి ట్రేడింగ్‌లో రంగాల వారీగా మిశ్రమ స్పందన కనిపించింది. నిఫ్టీ బ్యాంక్, ఆటో, ఐటీ, ఫైనాన్షియల్ సర్వీసెస్ సూచీలు లాభపడగా, మెటల్స్, ఎఫ్ఎంసీజీ, ఫార్మా రంగాల్లో లాభాల స్వీకరణ చోటుచేసుకుంది. ఎస్‌బీఐ, బీఈఎల్, మారుతీ, కోటక్ బ్యాంక్, టెక్ మహీంద్రా, టీసీఎస్, ఇన్ఫోసిస్, టాటా మోటార్స్ షేర్లు ప్రధాన లాభాల్లో ఉండగా.. బజాజ్ ఫిన్‌సర్వ్, టైటన్, ఐటీసీ, టాటా స్టీల్, హిందుస్థాన్ యూనిలీవర్ నష్టపోయాయి. బ్రాడర్ మార్కెట్లలోనూ కొనుగోళ్ల ఆసక్తి కనిపించడంతో స్మాల్ క్యాప్, మిడ్ క్యాప్ సూచీలు కూడా లాభాలతోనే ముగిశాయి.

## రూపాయి హవా

**డాలర్‌తో పోలిస్తే 23 పైసలు లాభపడిన రూపాయి**



ముంబై: అమెరికా డాలర్‌తో పోలిస్తే భారత రూపాయి బుధవారం ట్రేడింగ్‌లో భారీ లాభాలను నమోదు చేసింది. భారత్, అమెరికా మధ్య వాణిజ్య చర్చలు పునఃప్రారంభం కానుండటంతో మార్కెట్‌లో సానుకూల వాతావరణం నెలకొంది. దీనికి తోడు అంతర్జాతీయంగా డాలర్ బలహీనపడటంతో, రూపాయి మారకం విలువ రెండు వారాల్లో తొలిసారిగా 88 మార్కు కంటే దిగువకు చేరింది. ఉదయం ట్రేడింగ్ ప్రారంభంలో రూపాయి 23 పైసలు బలపడి 87.82 వద్ద కొనసాగింది. మంగళవారం నాటి ట్రేడింగ్‌లో రూపాయి 7 పైసలు లాభపడి 88.09 వద్ద ముగిసిన సంగతి తెలిసిందే. అయితే, ఈరోజు అంతకంటే మెరుగైన ప్రదర్శన కనబరిచింది. రూపాయి బలపడటానికి అంతర్జాతీయ పరిణామాలు కూడా తోడయ్యాయి. అమెరికా ఆర్థిక వ్యవస్థ మాంద్యం అంచున ఉందని వస్తున్న వార్తలతో డాలర్ ప్రపంచవ్యాప్తంగా ఒత్తిడికి గురైంది. ప్రముఖ క్రెడిట్ రేటింగ్ ఏజెన్సీ మూడీస్ ప్రధాన ఆర్థికవేత్త మార్క్ జాండీ ఇదే విషయాన్ని స్పష్టం చేశారు. అమెరికాలో ఉద్యోగాలు, ఉత్పాదకత, వ్యయాలకు సంబంధించిన డేటాను బట్టి చూస్తే దేశం మాంద్యం ముంగిట ఉందని ఆయన విశ్లేషించారు. ఈ సానుకూల పరిణామాలు ఉన్నప్పటికీ, ఇన్వెస్టర్లు ఆచితూచి వ్యవహరిస్తున్నారు. అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లపై తీసుకోబోయే నిర్ణయం కోసం మార్కెట్ వర్గాలు ఎదురుచూస్తున్నాయి. ఫెడ్ వడ్డీ రేట్లను తగ్గించే అవకాశం ఉందని అంచనాలు వెలువడుతున్నాయి. ఈ నిర్ణయం ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడుల ప్రవాహంపై తీవ్ర ప్రభావం చూపుతుంది. విశ్లేషకుల అంచనా ప్రకారం, రూపాయికి 88.20 వద్ద నిరోధం ఎదురుకావచ్చు. ఒకవేళ రూపాయి 87.90 స్థాయిని దాటి మరింత బలపడితే, 87.50 లేదా 87.20 స్థాయులకు కూడా చేరే అవకాశం ఉందని వారు అభిప్రాయపడుతున్నారు. మరోవైపు, డాలర్ ఇండెక్స్ 0.11 శాతం పెరిగి 96.73 వద్ద ఉండగా, బ్రెంట్ ముడిచమురు ఫ్యూచర్స్ ట్రేడ్‌లో 0.20 శాతం తగ్గి బ్యారెల్‌కు 68.33 డాలర్ల వద్ద కొనసాగుతోంది.

వయ్యారి చిత్రం



నిహారిక ఎన్ఎం




## తమ్ముడు నితిన్.. ఐ ఒక్క ఛాన్స్..?

టాలీవుడ్ లో బ్యాడ్ లక్‌ను వెంట పెట్టుకునే హీరో ఎవరైనా ఉన్నారంటే అది నితినే. హీరోగా పరిచయమై రెండు దశాబ్దాలు కావొస్తున్నా.. తనతో ఎంట్రీ ఇచ్చిన వాళ్లు స్టార్స్ అవగా, తన తర్వాత వచ్చిన వాళ్లు కూడా అదరగొట్టేస్తున్నారు. కానీ నితిన్ మాత్రం ఇంకా ఆ లవర్ బోయ్ ఇమేజ్ తోనే కెరీర్ కొనసాగిస్తున్నాడు. కొన్ని ప్రయోగాలు అతను చేయడానికి ముందుకు రాకపోగా కొన్ని ప్రయత్నాలు చేసినా అవి వర్క్ అవుట్ కాలేదు. నితిన్ కెరీర్ ప్రస్తుతం చాలా రిస్క్ ఫేజ్ లో ఉంది. తమ్ముడు సినిమా తర్వాత నితిన్ చేయాల్సిన ప్రాజెక్ట్ లు హెూల్డ్ లో పడుతున్నట్టు తెలుస్తుంది. ఆల్రెడీ ఈ పాటికే సెట్స్ మీదకు వెళ్లాల్సిన ఎల్లమ్మ సినిమా నుంచి నితిన్ ని తప్పించారట. అఫీషియల్ గా చెప్పడమే తరువాయి అని టాక్. ఇక నితిన్ విక్రం కె కుమార్ తో ఒక సినిమా చేస్తడన్న టాక్ ఉంది. కానీ ఆ ప్రాజెక్ట్ గురించి ఎలాంటి అప్డేట్ రాలేదు. లేటెస్ట్ గా నితిన్ హీరోగా ఒక కొత్త దర్శకుడితో సినిమా ఉంటుందని అంటున్నారు. 70 యమ్‌య్ ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ లో ఈ సినిమా వస్తుందట. విజయ్ చిల్లా, శశి దేవిరెడ్డి ఈ నిర్మాతలు ఇద్దరు కలిసి భలే మంచి రోజు, యాత్ర, శ్రీదేవి సోడా సెంటర్ సినిమాలు చేశారు. ఐతే కొద్దిపాటి గ్యాప్ తర్వాత మళ్లీ ఈ బ్యానర్ లో కొత్త సినిమా వస్తుందట. ఈ సినిమా నితిన్ కి సూటయ్యే పర్ఫెక్ట్ కథతో వస్తుందట. ఫ్లాపుల్లో ఉన్నా నితిన్ తో మళ్లీ ఒక ఎంటర్టైన్మెంట్ సినిమా తీస్తే వర్క్ అవుట్ అవుతుంది. కానీ రెండు అలాంటి సినిమాలు తీసి హిట్ పడగానే నితిన్ తో ప్రయోగం చేద్దాం అంటే మాత్రం రిస్క్ లో పడినట్టే. తమ్ముడు సినిమా నితిన్ ఎఫర్ట్స్ కనిపిస్తున్నా అది డైరెక్టర్, హీరో కొలాబరేషన్ వల్ల ఏర్పడిన మిస్టేక్. దాని వల్ల నితిన్ కు నెక్స్ట్ రావాల్సిన ఎల్లమ్మ ఛాన్స్ మిస్ అయ్యింది.

## మరోసారి విజయ్
## హాలీవుడ్ టచ్

విజయ్ దేవరకొండను కింగ్డమ్ సినిమా నిరాశ పర్చింది. తొలుత సినిమాకు మంచి రెస్పాన్స్ వచ్చినా లాంగ్ రన్ లో నిలదొక్కుకోలేకపోయింది. దీంతో సరైన హిట్ కోసం విజయ్ ఇంకా ఎదురు చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఆయన తన తదుపరి సినిమాపైనే ఆశలన్నీ పెట్టుకున్నారు. ప్రస్తుతం విజయ్ ప్రముఖ దర్శకుడు రాహుల్ సంకృత్యాన్ తో ఓ సినిమా చేస్తున్నారు. ఇది వీడీ 14 ప్రాజెక్ట్ టైటిల్ తో పాన్ ఇండియా లెవెల్ లో తెరకెక్కుతుంది. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై ఈ సినిమా రూపొందుతోంది. నేషనల్ క్రష్ రష్మిక మంధన్నా హీరోయిన్ గా నిటిస్తుంది. టాలీవుడ్ లో వీళ్లది జోడీ సెన్సేషల్ జోడీ కావడంతో సినిమాపై హైప్ ఉంది. అయితే ఇంకో విషయం ప్రస్తుతం ఆసక్తిని రేపుతోంది. అదేంటంటే, హాలీవుడ్ స్టార్ ఆర్నాల్డ్ వోస్లూ ఈ సినిమాలో విలన్ పాత్రలో కనిపించనుండడమే. హాలీవుడ్‌లో ది మమ్మీ సిరీస్ ద్వారా పాపులారిటీ తెచ్చుకున్న ఆర్నాల్డ్ వోస్లూ.. ఈ చిత్రంతో టాలీవుడ్ లో తన అరంగేట్రం చేయబోతున్నారు.






## బాలీవుడ్ నిర్మాతలకు అనురాగ్ చురకలు

ఆర్జీవీ శిష్యుడిగా దర్శకత్వ రంగంలోకి అడుగుపెట్టిన డైరెక్టర్ అనురాగ్ కష్యప్ బాలీవుడ్ లో ఎన్నో హిట్ సినిమాలకు దర్శకత్వం వహించారు. అలాగే నిర్మాతగా కూడా రాణించారు. తాజాగా తన కొత్త మూవీ నిషాంచి ప్రమోషన్స్ లో భాగంగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న అనురాగ్ కష్యప్ మరోసారి బాలీవుడ్ ఇండస్ట్రీ నిర్మాతలపై సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆయన ఆ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. "బాలీవుడ్ లో ఉన్న నిర్మాతలు కొత్తరకం సినిమాలు తీయడానికి మొగ్గు చూపరు.కానీ సౌత్ లో ఏదైనా సినిమా వస్తే దాన్ని రీమేక్ చేయడానికి, దాన్ని అనుసరించి తీయడానికి మాత్రమే ముందుకు వస్తారు. కొత్త లోక సినిమా బాగా ఆడడానికి కారణం అక్కడి చిత్ర నిర్మాతలు సినిమాకి బాగా సహకరిస్తున్నారు. వేరే ఇండస్ట్రీలో బ్లాక్ బస్టర్ హిట్ అయిన సినిమాలను బాలీవుడ్ నిర్మాతలు చాలా తొందరగా అలాంటి సినిమా చేయడానికి చూస్తారు. వాళ్లు కేవలం సినిమా హిట్ అయిందా లేదా అనేది మాత్రమే చూస్తారు. కానీ ఆ సినిమాల గురించి పూర్తిగా వాళ్లకి తెలియదు" అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు.

## బాలీవుడ్‌కు వెళ్లడానికి కారణమదే



కెరీర్ పీక్స్ లో ఉన్నప్పుడే తన చిన్నప్పటి ఫ్రెండ్ ఆంటోనీని పెళ్లి చేసుకున్నారు కీర్తి. పెళ్లి తర్వాత కూడా సినిమాల్లో కంటిన్యూ చేయనున్నట్టు కీర్తి ఇప్పటికే చెప్పారు. కీర్తి సురేష్.. సౌత్ స్టార్ హీరోయిన్ గా వరుస పెట్టి సినిమాలు చేసిన అమ్మడు ఓ వైపు హీరోయిన్ గా కమర్షియల్ మూవీస్ చేస్తూనే మరోవైపు ఫీమేల్ సెంట్రిక్ సినిమాలతో కూడా ఆడియన్స్ ను మెప్పిస్తూ వస్తున్నారు. కెరీర్ పీక్స్ లో ఉన్నప్పుడే తన చిన్నప్పటి ఫ్రెండ్ ఆంటోనీని పెళ్లి చేసుకున్నారు కీర్తి. పెళ్లి తర్వాత కూడా సినిమాల్లో కంటిన్యూ చేయనున్నట్టు కీర్తి ఇప్పటికే చెప్పారు. అయితే కీర్తి చెప్పడమైతే చెప్పారు కానీ పెళ్లి తర్వాత అమ్మడు కొత్త సినిమా సైన్ చేయడానికి చాలానే టైమ్ తీసుకున్నారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో తన సినిమాల గురించి, నెక్స్ట్ చేయబోయే మూవీస్ గురించి మాట్లాడారు కీర్తి సురేష్. ఇండస్ట్రీలో తాను ఇంకా చాలా జర్నీ చేయాల్సి ఉందని, అందుకే తొందరపడి సినిమాలు చేయడం లేదని తెలిపారు. ఓ వైపు గ్లామర్ రోల్స్ చేస్తూనే మరోవైపు నటనా ప్రాధాన్యమున్న సినిమాలు చేసేలా కెరీర్‌ను ప్లాన్ చేసుకుంటున్నానని, బాలీవుడ్ లో చేసిన బేబీ జాన్ తన కెరీర్లోనే కొత్త ఛాప్టర్ అని, తనను ఛాలెంజ్ చేసే క్యారెక్టర్లు, కొత్త కథల కోసం మాత్రమే తాను బాలీవుడ్ కు వెళ్లానని, అక్కడ వర్క్, కల్చర్ చాలా కొత్తగా ఉన్నాయని, అవన్నీ తెలుసుకుంటూ కెరీర్లో కొత్త విషయాలను నేర్చుకుంటున్నానని, ఈ జర్నీని చాలా ఎంజాయ్ చేస్తున్నా అని కీర్తి పేర్కొన్నారు.



## 100 కోట్ల క్లబ్‌లో మిరాయ్

తెలుగు సినిమాల్లో బాక్సాఫీస్ హంగామా మళ్లీ మిరాయ్ రూపంలో కనిపిస్తోంది. యంగ్ హీరో తేజ సజ్జా ప్రధాన పాత్రలో తెరకెక్కిన ఈ చిత్రం ప్రతి రోజు కొత్త రికార్డులు సృష్టిస్తూ దూసుకుపోతోంది. విడుదలైనప్పటి నుంచి హౌస్‌ఫుల్ షోలు కొనసాగుతున్న ఈ సినిమాకి అన్ని వర్గాల ప్రేక్షకుల నుంచి అద్భుతమైన రెస్పాన్స్ వస్తోంది. ఇప్పటికే హనుమాన్ తో రికార్డ్ స్థాయిలో రెస్పాన్స్ అందుకున్న తేజ ఇప్పుడు మిరాయ్ తో మరో మైల్ స్టోన్ ను సొంతం చేసుకున్నాడు. ప్రత్యేకంగా 5 రోజులు పూర్తికావడానికి ముందే మిరాయ్ 100 కోట్ల గ్రాస్ క్లబ్‌లోకి అడుగుపెట్టడం ఇండస్ట్రీని ఆశ్చర్యపరుస్తోంది. సాధారణంగా ఇంత భారీ వసూళు సాధించడం స్టార్ హీరోలకే సాధ్యమవుతుందని భావిస్తారు. కానీ తేజ సజ్జా మాత్రం తన కష్టానికి, తన ఎంపిక చేసిన కంటెంట్‌కి తగిన ప్రతిఫలాన్ని అందుకుంటూ కొత్త రికార్డులు క్రియేట్ చేస్తున్నారు. రాబోయే రోజుల్లో మరెన్ని రికార్డులను బద్దలుకొడుతుందో చూడాలి.



## కళ్లు చూసి ఎగతాళి చేశారు

మనిషి అన్న తర్వాత లోపాలు సహజం. అయితే కొన్ని లోపాలకు భగవంతుడు పుట్టుకతోనే ఇస్తే మరికొన్ని మాత్రం మనం చేతులారా చేసుకుంటే వస్తాయి. ఆ లోపాలను చూసి కొందరు ఎగతాళి చేస్తూ ఉంటారు. ఫేమస్ డ్యాన్స్ మాస్టర్ గా పేరు సంపాదించుకున్న శాండీ మాస్టర్ ను కూడా అలానే గేలి చేశారట. తన కళ్లను చూసి డెత్ గోట్ ఐస్ అంటూ ఏడిపించేవారని చెప్పారు శాండీ. లియో, లోక, తాజాగా కిష్కింధపురి సినిమాల్లో విభిన్న పాత్రల్లో విలన్ గా నటించి అందరి దృష్టిని ఎట్రాక్ట్ చేసిన శాండీ మాస్టర్ రీసెంట్ గా తన జర్నీ గురించి ఇంట్రెస్టింగ్ విషయాలను బయటపెట్టారు. అందరూ ఏడిపించిన ఆ కళ్ల వల్లే తాను ఇవాళ ఈ స్థాయిలో ఉన్నానని, ఆ కళ్లు చూసే లోకేష్ కనగరాజ్ తనకు లియోలో సైకో క్యారెక్టర్ ను ఆఫర్ చేశారని అన్నారు.



## మైత్రి మువీ మేకర్స్‌పై ఇళయరాజా గెలుపు

తెలుగు నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ వారు తమిళ్‌లో స్టార్ హీరో అజిత్‌తో నిర్మించిన 'గుడ్ బ్యాడ్ అగ్లీ' సినిమా మేకింగ్ సమయంలో తీవ్ర ఒడిదుడుకులు ఎదుర్కొన్న విషయం తెల్సిందే. పలు విషయాలు సినిమాకు అడ్డంకిగా మారాయి. అజిత్ తోడ్పాటు, మైత్రి మూవీ మేకర్స్ వారి పట్టుదల కారణంగా సినిమా పూర్తి అయ్యి విడుదల కాగలిగింది. మరో హీరో లేదా మరో నిర్మాణ సంస్థ అయితే కచ్చితంగా గుడ్ బ్యాడ్ అగ్లీ సినిమా ఇప్పటికీ విడుదల కాకపోయేది అనేది తమిళ సినీ వర్గాల టాక్. ఆ విషయం పక్కన పెడితే సినిమా విడుదలైనప్పటి నుంచి వివాదాలు చుట్టుముట్టిన విషయం తెల్సిందే.

ఐసీసీ ర్యాంకింగ్స్‌లో టీమిండియా ప్లేయర్ల సత్తా

టీ20 బ్యాటర్‌గా అభిషేక్ శర్మ

ఆల్‌రౌండర్‌గా హార్దిక్ పాండ్యా

బౌలర్‌గా వరుణ్ చక్రవర్తి

# నం. 1 ఆటగాళ్లు!







**ఆసియా కప్ 2025 టోర్నీలో వరుసగా రెండు మ్యాచ్‌ల్లోనూ దుమ్మురేపిన టీమిండియా ఆటగాళ్లు ఐసీసీ ర్యాంకింగ్స్‌లోనూ సత్తా చాటారు. ఇప్పటికే టీ20 బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో అభిషేక్ శర్మ, ఆల్‌రౌండర్ల జాబితాలో హార్దిక్ పాండ్యా అగ్రస్థానంలో కొనసాగుతుండగా.. తాజాగా బౌలింగ్ విభాగంలో వరుణ్ చక్రవర్తి టాప్ ర్యాంకును సొంతం చేసుకున్నాడు.**

తాజాగా వెల్లడించిన ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్‌లో మూడు విభాగాల్లో టీమిండియా ఆటగాళ్లే అగ్రస్థానంలో నిలిచారు. ఈ ఏడాది మెరుగైన ప్రదర్శన చేసిన వరుణ్ చక్రవర్తీ టాప్ ర్యాంక్ అందుకున్నాడు. దాంతో భారత్ తరఫున ఈ ఘనత సాధించిన మూడో బౌలర్‌గా నిలిచాడు. గతంలో జస్‌ప్రీత్ బుమ్రా, రవి బిష్ణోయ్ మాత్రమే ఈ ఘనత సాధించారు. ఆసియా కప్ 2025లో వరుసగా రెండు మ్యాచ్‌ల్లో వరుణ్ మెరుగైన ప్రదర్శన చేశాడు. దాంతో మూడు స్థానాలు ఎగబాకి అగ్రస్థానాన్ని కైవసం చేసుకున్నాడు. ప్రస్తుతం వరుణ్ ఖాతాలో 733 రేటింగ్ పాయింట్స్ ఉండగా.. అతని తర్వాత నిలిచిన జాకబ్ డఫీ(717), అకీల్ హుసేన్(707), ఆడమ్ జంపా(700), అదిల్ రషీద్(677) టాప్-5లో ఉన్నారు. భారత జట్టులో చోటు కోల్పోయిన రవి బిష్ణోయ్ రెండు ర్యాంకులు దిగజారి 8వ స్థానంలో నిలిచాడు. ఆసియా కప్‌లో రెండు మ్యాచ్‌ల్లో ఏడు వికెట్లు పడగొట్టిన కుల్దీప్ యాదవ్ 16 స్థానాలను మెరుగుపర్చుకొని 23వ ర్యాంకులోకి దూసుకొచ్చాడు. బెంచ్‌కే పరిమితమైన అర్ష్‌దీప్ సింగ్ ఐదు స్థానాలు దిగజారి 14వ స్థానంలో నిలిచాడు. ఆసియా కప్ 2025లోనూ విధ్వంసకర బ్యాటింగ్‌తో చెలరేగిన అభిషేక్ శర్మ(884) తన అగ్రస్థానాన్ని నిలబెట్టుకున్నాడు. రెండో ర్యాంకర్ తిలక్ వర్మ మాత్రం నాలుగో స్థానానికి పడిపోయాడు. సూర్యకుమార్ యాదవ్ ఒక స్థానం దిగజారి ఏడో స్థానంలో నిలిచాడు. ఆల్‌రౌండర్ల జాబితాలో హార్దిక్ అగ్రస్థానంలో కొనసాగుతుండగా.. అక్షర్ పటేల్ రెండు స్థానాలు ఎగబాకి 12వ ర్యాంక్ సాధించాడు. అభిషేక్ శర్మ(161) నాలుగు స్థానాలు దూసుకొచ్చి 14వ ర్యాంక్ అందుకున్నాడు.




# ఫైనల్‌లో నీరజ్ చోప్రా

ప్రత్యర్థి పాక్ ఆటగాడే!


వరల్డ్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో భారత బల్లెం వీరుడు, గోల్డెన్ బాయ్ నీరజ్ చోప్రా ఫైనల్ చేరాడు. బుధవారం టోక్యో నేషనల్ స్టేడియం వేదికగా జరిగిన క్వాలిఫికేషన్ రౌండ్‌లో గ్రూప్-ఏలో బరిలోకి దిగిన నీరజ్ చోప్రా తొలి ప్రయత్నంలోనే ఈటెను 84.85 మీటర్ల దూరం విసిరి ఫైనల్‌కు అర్హత సాధించాడు. యూజిన్ వేదికగా జరిగిన 2022 అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో సిల్వర్ గెలిచిన నీరజ్ చోప్రా.. 2023లో బుడపెస్ట్‌లో స్వర్ణం సాధించి సరికొత్త చరిత్రను సృష్టించాడు. పారిస్ ఒలింపిక్స్‌లో సిల్వర్ మెడల్ గెలిచాడు. ఈ సారి డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగిన నీరజ్ చోప్రాకు జర్మనీ, చెక్ రిపబ్లిక్ ఆటగాళ్లతో పాటు దాయాదీ పాకిస్థాన్ ప్లేయర్ అర్షద్ నదీమ్ నుంచి తీవ్ర పోటీ ఎదురు కానుంది. భారత్‌కే చెందిన సచిన్ యాదవ్‌తో కలిసి నీరజ్ చోప్రా గ్రూప్-ఏలో ఉ ఒడగా.. పాకిస్థాన్ ప్లేయర్ గ్రూప్-బీలో పోటీపడుతున్నాడు. క్వాలిఫికేషన్ రౌండ్‌లో ఈటెను 84.50 మీటర్ల దూరం విసరాల్సి ఉంటుంది. రెండు గ్రూప్స్ నుంచి టాప్-12 మెంబర్స్ ఫైనల్‌కు అర్హత సాధిస్తారు. ఈ టోర్నీలో నీరజ్ చోప్రా బంగారు పతకం సాధిస్తే.. అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్‌లో వరుసగా రెండు స్వర్ణాలు గెలిచిన మూడో జావెలిన్ త్రోయర్‌గా నిలిస్తాడు. గతంలో చెక్ లెజెండ్ జాన్ జీలెంజీ(1993, 1995), జర్మనీ ప్లేయర్ జోహన్నెస్ వెట్టెర్(2019, 2022) ఈ ఫీట్ సాధించారు. ప్రస్తుతం జాన్ జీలెంజీ నీరజ్ చోప్రాకు కోచ్‌గా వ్యవహరిస్తుండటం విశేషం.

# భారత్-వుమెన్ ఘన విజయం

## ఆస్ట్రేలియాపై భారీ గెలుపు

మహిళల వన్డే ప్రపంచకప్ 2025 టోర్నీకి సన్నాహకంగా సొంతగడ్డపై ఆస్ట్రేలియాతో జరుగుతున్న మూడు వన్డేల సిరీస్‌లో టీమిండియా ఎట్టకేలకు విజయం సాధించింది. తొలి మ్యాచ్ పరాజయం నుంచి త్వరగానే తేరుకున్న హర్మన్‌ప్రీత్ సారథ్యంలోని భారత జట్టు.. బుధవారం జరిగిన రెండో వన్డేలో సమష్టిగా రాణించి 102 పరుగుల భారీ తేడాతో ఆసీస్‌ను చిత్తు చేసింది. ఓపెనర్ స్మృతి మంధాన(91 బంతులాడి 14 ఫోర్లు, 4 సిక్స్‌లతో 117) విధ్వంసకర శతకంతో భారత విజయంలో కీలక పాత్ర పోషించింది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ 49.5 ఓవర్లలో 292 పరుగులకు ఆలౌటైంది. మంధానకు తోడుగా దీప్తి శర్మ(40) ఒక్కతే రాణించగా మిగతా బ్యాటర్లు విఫలమయ్యారు. ఆసీస్ బౌలర్లలో డార్సీ బ్రౌన్(3/42) మూడు వికెట్లు తీయగా.. మేగన్ స్కట్, అన్నబెల్ సదర్లాండ్, తహిలా మెక్‌గ్రాత్ చెరో వికెట్ తీసారు. అనంతరం ఆస్ట్రేలియా 190 పరుగులకే కుప్పకూలి ఘోర పరాజయాన్ని మూటగట్టుకుంది. భారత బౌలర్లలో క్రాంతి గౌడ్(3/28) మూడు వికెట్లు తీయగా.. దీప్తి శర్మ(2/24) రెండు వికెట్లు పడగొట్టింది. రేణుకా సింగ్, స్నేహ్ రాణా, అరుంధతి రెడ్డి, రాధా యాదవ్ తలో వికెట్ తీసారు. ఆసీస్ బ్యాటర్లలో ఎల్లిస్ పెర్రీ(44), సదర్లాండ్(45) టాప్ స్కోరర్లుగా నిలిచారు. ఈ విజయంతో మూడు వన్డేల సిరీస్ 1-1తో సమంగా నిలిచింది. సిరీస్ డిసైడర్‌గా మారిన ఆఖరి వన్డే శనివారం జరగనుంది. 2007 తర్వాత సొంతగడ్డపై ఆస్ట్రేలియాపై టీమిండియా సాధించిన తొలి విజయం ఇదే కావడం గమనార్హం.




# ఓడినా రషీద్ ఖాన్ రికార్డు

ఆసియా కప్ 2025లో భాగంగా బంగ్లాదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో అఫ్గానిస్తాన్ జట్టు ఓడిపోయినప్పటికీ.. అఫ్గాన్ స్టార్ స్పిన్నర్ రషీద్ ఖాన్ ఓ అరుదైన రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. ఈ మ్యాచ్‌లో 2 వికెట్లు తీయడం ద్వారా టీ20 ఆసియా కప్ చరిత్రలోనే అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా నిలిచాడు. అంతకు ముందు ఈ రికార్డు భారత సీనియర్ పేసర్ భువనేశ్వర్ కుమార్ పేరిట ఉండేది.

**టీ20 ఆసియా కప్‌లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్లు వీరే..**

**రషీద్ ఖాన్: 14 వికెట్లు (అఫ్గానిస్తాన్)**

**భువనేశ్వర్ కుమార్: 13 వికెట్లు (భారత్)**

**అమజద్ జావెద్: 12 వికెట్లు (యూఏఈ)**

**వనిందు హసరంగ: 12 వికెట్లు (శ్రీలంక)**

**హార్దిక్ పాండ్యా: 12 వికెట్లు (భారత్)**



# చాహల్ భయపడ్డాడు

టీమిండియా సీనియర్ స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్‌పై అతని మాజీ సతీమణి ధన శ్రీ వర్మ సంచలన ఆరోపణలు చేసింది. తాను నోరు విప్పుతానని భయపడే చాహల్ లేనిపోని పుకార్లు ప్రచారం చేశాడని పేర్కొంది. తాను చాహల్‌ను మోసం చేశాననే ప్రచారం పీఆర్ స్టంట్ అని, తన నోరు మూయించేందుకు చేసిన ఎత్తుగడ అని స్పష్టం చేశారు. కొరియోగ్రాఫర్ అయిన ధనశ్రీ వర్మను యుజ్వేంద్ర చాహల్ ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు. లాక్‌డౌన్ సమయంలో డ్యాన్స్ నేర్చుకునేందుకు ధనశ్రీకి దగ్గరైన చాహల్.. ఆమెపై మనసుపారేసుకొని మనువాడాడు. అయితే వీరి వైవాహిక జీవితం ఎక్కువ రోజులు కొనసాగలేదు. మనస్పర్థలు రావడంతో పరస్పర అంగీకారంతో ఈ ఏడాది విడాకులు తీసుకున్నారు. ధన శ్రీ వరకు విడాకులు ఇచ్చిన అనంతరం చాహల్.. ఆర్జే మహ్‌వశ్‌తో డేటింగ్ చేస్తున్నట్లు వార్తలు వచ్చాయి. ఈ ఇద్దరూ కలిసి బహిరంగంగానే తిరుగుతుండటంతో ఈ వార్తలకు బలం చేకూరింది. మరోవైపు చాహల్‌తో విడాకుల అనంతరం ఒంటరిగా ఉంటున్న ధనశ్రీ వర్మ.. తన కెరీర్‌పై ఫోకస్ పెట్టింది. తాజాగా ఓ టీవీ రియాల్టీ షోలో కంటెస్టెంట్‌గా పాల్గొంది. ఈ షోలో తన విడాకులపై వచ్చిన పుకార్లకు వివరణ ఇచ్చుకుంది. ముఖ్యంగా చాహల్‌ను తాను మోసం చేశానని జరుగుతున్న ప్రచారాన్ని ఖండించింది. ఇదంతా నెగటివ్ పీఆర్‌లో భాగంగానే చేశారని ఆరోపించింది.

ఈవార్తలు

# ప్రజావాణి

గురువారం 18-9-2025 | www.evarthalu.com



..........వివేక వాణి..........

అసత్యం కన్నా సత్యం అనంత రెట్లు బరువైనది, మంచితనం కూడా అంతే.

– స్వామి వివేకానంద




డిజిటల్ అరెస్ట్ అనే మోసం ఈ మధ్య కాలంలో దేశంలో ఆర్థిక నేరాలకు సంబంధించిన పెద్ద సమస్యగా మారింది. సైబర్ నేరగాళ్లు వ్యక్తిగత సమాచారాన్ని అందజేసేలా ప్రజలను మోసగించడానికి భయం, ఒత్తిడిని ఉపయోగిస్తున్నారు. విద్యావంతులు, పేరున్న ప్రముఖులు, ధనవంతులను కూడా సైబర్ నేరగాళ్లు మోసం చేసి డబ్బు కాజేయడం చూస్తున్నాం. బాగా చదువుకున్నవాళ్లని, భారీగా ఆస్తులు కలిగిన వారిని, ప్రభుత్వ ఉద్యోగులను కూడా వదలకుండా లూటీ చేయడానికి డిజిటల్ అరెస్ట్ అనే కొత్త రకం స్కామ్‌ని కనిపెట్టారు.

# డిజిటల్ అరెస్ట్.. పెను ముప్పు

ప్రస్తుతం ఆన్‌లైన్ మోసాలు మరింత అధునాతనంగా మారుతున్నాయి. దీనికి 'డిజిటల్ అరెస్ట్' పేరుతో చేసే మోసమే ఒక ప్రధాన ఉదాహరణ. ఇందులో మోసగాళ్లు చట్టాన్ని అమలు చేసే అధికారులుగా నటిస్తారు. ఇక్కడ వ్యక్తులకు వాట్సాప్/స్కైప్ వంటి ప్లాట్‌ఫాంల ద్వారా ఫోన్ కాల్ చేస్తారు. సీబీఐ, ఆదాయపన్ను అధికారులు లేదా కస్టమ్స్ ఏజెంట్ల వలె చెలామణి అయ్యే మోసగాళ్లు ఇక్కడ వ్యక్తులకు ఫోన్ చేసి బెదిరిస్తారు. మీరు లేదా మీ కుటుంబ సభ్యుల్లో ఒకరు మనీలాండరింగ్, పన్ను ఎగవేత లేదా మాదకద్రవ్యాల/మానవ అక్రమ రవాణా వంటి తీవ్రమైన నేరంలో పాలుపంచుకున్నారంటూ లేదా ఇందులో మీ పేరు/అడ్రస్ ఉందంటూ ఆరోపిస్తారు. మీ ఆధార్ కార్డు/పాన్ ద్వారా అక్రమ లావాదేవీలు జరిగాయని నేర అభియోగం మోపుతారు.

మీరు ఈ కేసులో డిజిటల్ అరెస్ట్ అయ్యారంటూ బెదిరిస్తూ, వ్యక్తిగత బ్యాంకు సమాచారం కోరతారు లేదా పెద్ద మొత్తంలో డబ్బు డిమాండ్ చేస్తారు. ఇటువంటి కేసుల్లో సాధారణంగా పెద్ద మొత్తంలో మీ తరపున హామీగా డబ్బును డిపాజిట్ చేయాలని, కేసు దర్యాప్తు పూర్తయిన తర్వాత దాన్ని తిరిగి వాపసు చేస్తామని చెప్పొచ్చు. ఇలాంటి విషయాల్లో బాధితులు భయాందోళనలకు గురయి నేరగాళ్ల డిమాండ్లకు తలొగ్గే ప్రమాదం లేకపోలేదు. సమాజంలో తమ ప్రతిష్ట దెబ్బతింటుందనే భయం, కుటుంబ సభ్యులపై ప్రభావం వల్ల త్వరిత పరిష్కారాలను కోరుకునేలా చేస్తుంది. ఈ నకిలీ అధికారులు పోలీసు యూనిఫామ్‌ను ధరించడమే కాకుండా వ్యక్తులకు నమ్మకం కలిగించడానికి ప్రభుత్వ లోగోలను ఉపయోగిస్తారు. చట్టబద్ధంగా కనిపించడానికి అధికారికంగా ధ్వనించే నేపథ్య శబ్దాలను వినిపిస్తారు. వారు కాల్‌లో ఉన్నప్పుడు తరచూ అరెస్ట్, తక్షణ చట్టపరమైన చర్యలంటూ బెదిరిస్తుంటారు. కాల్ కట్ చేయకుండా మేం చెబుతున్న ఆదేశాలను పాటించాలంటూ, బాధితులను వారి సంబంధీకులతో మాట్లడకుండా ఫోన్‌లోనే కట్టడిచేస్తారు. ఇక్కడ వ్యక్తులను మరింత నమ్మించడానికి పోలీస్ స్టేషన్ లాంటి సెటప్‌ను సృష్టిస్తారు.

హెూం వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఇటీవల రాష్ట్రాలలోని సీనియర్ పోలీసు అధికారులతో సమావేశమై, డిజిటల్ అరెస్ట్ స్కామ్‌ను జాతీయ ముప్పుగా పేర్కొంది. 2024 చివరలో ఇటువంటి మోసాలు, విస్తృత సైబర్ మోసాలను దర్యాప్తు చేయడానికి ఒక ఉన్నత స్థాయి కమిటీని కూడా ఏర్పాటు చేశారు. ఇప్పటికే మోసగాళ్లతో ముడిపడి ఉన్న వేలాది వాట్సాప్ ఖాతాలను బ్లాక్ చేసింది. ఈ నేరాలలో ఉపయోగించే సిమ్ కార్డులు, పరికరాలు, వీఓఐపీ సేవలను నిలిపివేయడానికి టెలికాం ప్రొవైడర్లతో కలిసి పనిచేస్తోంది. ఈ ఏడాది జనవరిలో బ్యాంకు చీఫ్‌లతో జరిగిన సమావేశంలో ఆర్‌బిఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా, పెరుగుతున్న డిజిటల్ మోసాల గురించి హెచ్చరించారు. డిజిటల్ అరెస్ట్ అనేది మోసపూరితతరమైన తీవ్రమైన సమస్య. ఇక్కడ మీరు ఏమి చేయాలో తెలుసుకోవడం ద్వారా మిమ్మల్ని మీరు రక్షించుకోవచ్చు. ఇక్కడ స్కామర్లు మీ భయంపైనే పూర్తిగా ఆధారపడతారని గ్రహించాలి. అంటే, మీ భయమే వారికి ఆయుధం కానీ, వారి దగ్గర మీకు సంబంధించిన ఎలాంటి కీలక విషయం లేదని తెలుసుకోవాలి. ముఖ్యంగా, బ్యాంకు వివరాల కోసం పోలీసులు మిమ్మల్ని ఫోన్‌లో అడగరని తెలుసుకోవాలి. నిజమైన ప్రభుత్వం, చట్టాన్ని అమలు చేసే ఏజెన్సీలు ఫోన్ కాల్స్ ద్వారా డబ్బు అడగవు, కేసులను విచారించవు. లా ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీలు ఫోన్‌లో తక్షణ అరెస్టులంటూ బెదిరించవని మీరు గ్రహించాలి.

మీకు కూడా అలాంటి కాల్ వస్తే, ముందు ప్రశాంతంగా ఉండండి. వ్యక్తిగత/ఆర్థిక సమాచారాన్ని ఎట్టిపరిస్థితుల్లో మీ బ్యాంకు సిబ్బందితో సహా ఎవ్వరికి ఫోన్‌లో చెప్పొద్దు. సున్నితమైన సమాచారం కోసం అడిగే కాలర్ల(ఫోన్ల)ను ఎల్లప్పుడూ అనుమానించడమే మేలు. బ్యాంకులు లేదా ప్రభుత్వ ఏజెన్సీలతో సహా ఏ చట్టబద్ధమైన సంస్థ కూడా ఫోన్ ద్వారా మీ ఓటీపీ లేదా పాస్‌వర్డ్‌లను అడగవు. ఇలాంటి మోసాల గురించి మీరు, మీ కుటుంబ సభ్యులు అవగాహన పెంచుకోవడం చాలా అవసరం. మీ ఫోన్‌లో కాల్–బ్లాకింగ్ ఫీచర్లను ఉపయోగించొచ్చు. తెలియని లేదా అనుమానాస్పద నంబర్ల నుంచి వచ్చే కాల్స్‌కు సమాధానం ఇవ్వడం మానుకోవడం కూడా చాలా మంచిది. ఒకవేళ ఏదైనా కాల్‌కు సమాధానం ఇచ్చినట్లయితే, వ్యక్తిగత సమాచారాన్ని ఎప్పుడూ తెలపొద్దు. ఇంకా, ఫోన్ చేసిన వారి పేరు, పనిచేసే విభాగం, ఫోన్ నంబర్ అడగండి. సైబర్ నేరాల్లో డబ్బులు కోల్పోయినప్పుడు 1930కు తక్షణమే ఫోన్ చేయడం ద్వారా డబ్బు రికవరీ చేయడానికి కొంతమేరకు అవకాశముంటుంది. ఇంకా, నేషనల్ సైబర్ క్రైం రిపోర్టింగ్ పోర్టల్ cybercrime.gov.in లో ఫిర్యాదు చేయాలి.



## 2024లో వందల కోట్ల మోసాలు

దేశంలో 2024 మొదటి త్రైమాసికంలో రూ.120.30 కోట్లను డిజిటల్ అరెస్టుల ద్వారా కేటుగాళ్లు దోచేశారని ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ నివేదిక చెబుతోంది. అలాగే, దేశంలో 2024 ఆర్థిక సంవత్సరంలో సైబర్ మోసాలకు సంబంధించిన కేసులు నాలుగు రెట్లు పెరిగాయని రాయిటర్స్ నివేదిక వెల్లడించింది. దీని ఫలితంగా 20 మిలియన్ల డాలర్ల నగదును ప్రజలు కోల్పోయారని తెలిపింది.




## పదిలంగా ఉండాల్సిందే!

పిల్లలపై లైంగిక దాడులను నిరోధించే చట్టమే పోక్సో చట్టం. పూర్తి పేరు.. ప్రొటెక్షన్ ఆఫ్ చిల్డ్రన్ ఫ్రమ్ సెక్సువల్ అఫెన్సెస్ యాక్ట్. 2012లో వచ్చిన ఈ చట్టం. 18 ఏళ్లలోపు పిల్లలందరికీ లైంగిక వేధింపుల నుంచి రక్షణ కల్పిస్తుంది. 12 సంవత్సరాల కంటే తక్కువ వయసున్న బాలికలపై అత్యాచారానికి పాల్పడే నిందితులకు కఠినమైన శిక్ష అమలయ్యేలా ఈ చట్టాన్ని రూపొందించారు. వారిపై అత్యాచారానికి పాల్పడ్డ దోషులకు మరణశిక్ష విధిస్తారు. అయితే, ఈ చట్టం గురించి చాలా మంది తల్లిదండ్రులకు తెలియదు.

దీని గురించి ప్రతి విద్యాసంస్థల్లోనూ అవగాహన కల్పిస్తే చాలావరకూ పిల్లలపై లైంగిక దాడులను అడ్డుకోవచ్చు. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లల తల్లిదండ్రులు ఎక్కువ శాతం నిరక్షరాస్యులే. వారికి ఇటువంటి చట్టాలమీద అవగాహన తక్కువ. పిల్లలను చేర్పించినప్పుడే ఈ చట్టం గురించి అవగాహన కల్పిస్తే మంచిది. టీచర్లు కూడా వాట్ ఈజ్ గుడ్ టచ్, వాట్ ఈజ్ బ్యాడ్ టచ్ అదే దానిపై అవగాహన కల్పించాలి. అసభ్యంగా ప్రవర్తిస్తే ఎలా ఎదుర్కోవాలో, ఎవరికి ఫిర్యాదు చేయాలో తెలియజేయాలి.

తల్లిదండ్రులు తెలుసుకోవాల్సిన ముఖ్యమైన విషయాలు:

1. 18 సంవత్సరాలలోపు బాలిక/బాలుడిపై జరిగే లైంగిక దాడులను నిరోధించే చట్టం. ఇది జండర్ న్యూట్రల్.
2. ఈ చట్టం ప్రకారం ఒక బాలిక/బాలుడు మీద లైంగికదాడి జరిగిందని అనుమానం వచ్చినా ఎవరైనా పోలీసులకు ఫిర్యాదు చేయొచ్చు.
3. ఏదైనా సంస్థలో పిల్లలపై జరిగిన లైంగికదాడిని దాచిపెట్టడం కూడా నేరం. దాచినవారూ శిక్షార్హులు.
4. ఫిర్యాదుకు కాలపరిమితి అంటూ ఏమీ లేదు. సాక్షాధారాలుంటే కొన్ని ఏళ్ల తర్వాతైనా ఫిర్యాదు చేయవచ్చు.
5. ఈ చట్టం ప్రకారం బాధితుల ఐడెంటిటీని గోప్యంగా ఉంచుతారు. కోర్టు కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో అనుమతిస్తే తప్ప దాడికి గురైన పిల్లల వివరాలను ఎట్టిపరిస్థితుల్లోనూ బయట పెట్టొద్దు.

### తీర్పులు ఇలా..

ప్రస్తుతం పోక్సో చట్టం కింద నమోదయ్యే కేసులన్నీ ఫాస్ట్ ట్రాక్ కోర్టుల్లో తీర్పులు ఇస్తున్నారు. నేరస్తుడి వయసును బట్టి న్యాయమూర్తులు శిక్షలు వేస్తున్నారు. కనీసం 20 ఏళ్ల జైలు శిక్ష అమలుచేస్తున్నారు.

# తొలిసారి కోర్టుకు వెళ్తున్నారా..?

చాలామందికి పోలీస్ స్టేషన్ అన్నా, కోర్టు అన్నా భయం. జీవితంలో వీలైనంత వరకు ఈ రెండింటి జోలికి పోవొద్దని కోరుకుంటారు. అయితే, మనకు తెలియకుండానే కొన్ని పరిస్థితులు మనల్ని పోలీస్ స్టేషన్ వైపు, కోర్టు వైపు నడిపిస్తుంటాయి. అయితే, పోలీస్ స్టేషన్లు, కోర్టులు సినిమాల్లో చూపించినట్లు ఉండవు అన్న విషయాన్ని కచ్చితంగా గుర్తుంచుకోవాలి. సినిమాల్లో మాదిరి ఏం మాట్లాడినా, ఏం చేసినా చెల్లుతుందిలే అనుకుంటే పొరపాటే అవుతుంది. సినిమాల్లో చూపించినట్లు, నిజజీవితంలో కోర్టులు, పోలీస్ స్టేషన్లకు చాలా తేడా ఉంటుందన్న విషయాన్ని గమనించాలి. మరి.. తొలిసారి కోర్టుకు వెళితే ఎలా ఉండాలి? ఎలాంటి దుస్తులు ధరించాలి? ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి? అన్నది తెలుసుకుంటే మంచిది.

- కేసుకు సంబంధించి న్యాయమూర్తి కేటాయించిన సమయానికి కోర్టులో ఉండాలి.
- వీలైనంత వరకు పిల్లలను కోర్టుకు తీసుకువెళ్లకూడదు.
- మోడ్రన్ దుస్తులు ధరించకూడదు. గుట్కాలు, సిగరెట్ వంటికి కోర్టుకు తీసుకెళ్లరాదు.
- ఫోన్‌ను సైలెంట్ మోడ్‌లో పెట్టుకోవాలి.
- కోర్టులో అతిగా మాట్లాడవద్దు. న్యాయమూర్తి మాట్లాడటానికి కొంత సమయం ఇస్తారు. ఆ సమయంలోనే మాట్లాడాలి.
- తరువాతి వాయిదా తేదీని తెలుసుకోవాలి.
- మీ లాయర్‌కు పదేపదే కాల్ చేసి విసిరించకూడదు. మీ లాయర్ బిజీగా ఉంటే, మెసేజ్ చేస్తే మంచిది.
- కోర్టులో ఉన్నంతసేపు మీ భావోద్వేగాలను నియంత్రణలో ఉంచుకోవాలి.



OWNED, PUBLISHED BY **BOMMAKANTI SHRAVAN KUMAR**, PRINTED BY SUNDAY PRINTING PRESS, #3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR - 522006, ANDHRA PRADESH. PUBLISHED AT #4-36, BALWANTHAPOOR, MALLIAL MANDAL, JAGITIAL DISTRICT - 505452, TELANGANA, EMAIL ID: contact@evarthalu.com, PHONE NUMBER: 9440455811, EDITOR: **BOMMAKANTI SHRAVAN KUMAR**, RNI REGD NO.: TGTEL/25/A1385. CORPORATE OFFICE: #1-5-431/20/4, JONNABANDA, OLD ALWAL, MEDCHAL MALKAJGIRI DISTRICT - 500010, TELANGANA. Landline: 040-35673004.